జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 23 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 107 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 25:00:48 వరకు నక్షత్రంఉత్తరాభాద్ర - 09:22:30 వరకు కరణంవణిజ - 13:55:11 వరకు, విష్టి - 25:00:48 వరకు పక్షంకృష్ణ యోగంఆయుష్మాన్ - 06:29:28 వరకు, సౌభాగ్య - 28:02:32 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత

### దేశ ప్రధాని కీర్ స్టార్మర్ పదవికి రాజీనామా

లండన్,జూన్22(ప్రజాజ్యోతి): బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత నెలకొంది. ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ తన పదవికి రాజీనామా చేశారు. లేబర్ పార్టీ ఒత్తిడి వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. పదవిలో ఉన్నంత కాలం విలువలకు కట్టుబడి పని చేసినట్లు తెలిపారు. తాజా పరిణామంతో బ్రిటన్‌లో దశాబ్ద కాలంలో తమ పదవులకు రాజీనామా చేసిన ప్రధానుల సంఖ్య ఆరుకి చేరింది.

మిగతా 2లో..

## మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

### డ్రోన్‌లతో వరుస దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

మాస్కో,జూన్22(ప్రజాజ్యోతి): రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు కొనసాగిస్తోంది. మాస్కో, దాని పరిసరాల ప్రాంతాలే లక్ష్యంగా ఆదివారం వందల డ్రోన్లతో విరుచుకుపడింది. వాటిలో దాదాపు 60 డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దాడుల నేపథ్యంలో నగరంలోని నాలుగు విమానాశ్రయాలు మూతపడ్డాయి. క్రిమియాపై కూడా ఉక్రెయిన్ దాడులకు పాల్పడుతుండడంతో అదనపు

మిగతా 2లో..

## భారత్ అభివృద్ధిని చూసింది

- విధ్వంసాన్ని కూడా ఎదుర్కొంది
- క్షణిక సంఘటనలతో అస్థిరపడిపోం
- వెయ్యేళ్ల భవిష్యత్తుకు పునాది వేస్తున్నాం
- భారత ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,జూన్22(ప్రజాజ్యోతి): భారతదేశం కేవలం ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు ప్రపంచానికి నమ్మకమైన భాగస్వామిగా, విశ్వసనీయ శక్తిగా అవతరించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ప్రపంచ సరఫరా గొలుసులు, సాంకేతికత, పెట్టుబడులు, వ్యూహాత్మక భాగస్వామ్యాల్లో భారత్‌పై ప్రపంచ దేశాలకు నమ్మకం పెరుగుతోందన్నారు. రిపబ్లిక్ మీడియా నెట్‌వర్క్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రిపబ్లిక్ సమిట్ 2026కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు కేవలం ఈ తరానికే కాకుండా వచ్చే వెయ్యేళ్ల భవిష్యత్తును నిర్మిస్తున్నాయని మోదీ పేర్కొన్నారు. భారతదేశం అనేది తాత్కాలిక లేదా క్షణిక సంఘటనలకు స్పందించి

మిగతా 2లో..





# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

### దేవరకద్ర డిఆర్‌ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి

### కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ

### రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

న్యూఢిల్లీ,జూన్22(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో

# సీఎం భేటీ

### కిషన్ రెడ్డితో కలసి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి

### మెట్రో రెండోదశ విస్తరణ తదితర ప్రాజెక్టులపై చర్చ

న్యూఢిల్లీ,జూన్22(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం భేటీ అయ్యారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి రైల్వేమంత్రితో రైల్ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై వారు చర్చించారు. ఐఆర్‌ఎఫ్‌సీ రుణ నిధుల విడుదలపైనా నేతలు సమీక్షించినట్లు సమాచారం. ఇటీవల కిషన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రైలుకు ఐఆర్‌ఎఫ్‌సీ రుణం త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. రైల్వేమంత్రితో భేటీ ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ క్రమంలో తాజా సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ టేకోవర్, మెట్రో ఫేజ్ 2 విస్తరణ, ఐఆర్‌ఎఫ్‌సీ పెండింగ్ నిధులు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి మధ్య డైలాగ్ వార్ జరుగుతోన్న వేళ ఈ భేటీకి ప్రాధ్యానత సంతరించుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఇరువురు ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపించుకుంటున్నారు. కిషన్ రెడ్డి వల్లే హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 ప్రాజెక్ట్ ఆగిపోయిందని

మిగతా 2లో..

# లక్నోలో భారీ అగ్నిప్రమాదం

- కోచింగ్ సెంటర్‌లో మంటలు
- 14మంది దుర్మరణం, ఇద్దరికి తీవ్ర గాయాలు
- చర్యలకు దిగిన యూపి సీఎం యోగి
- ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



లక్నో,జూన్22(ప్రజాజ్యోతి): ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అలీగంజ్ జిల్లా పూర్నియా ప్రాంతంలో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కోచింగ్ సెంటర్‌లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది.

మిగతా 12లో..

## ఫిలిప్పీన్స్‌లో కాల్పుల కలకలం

### స్కూల్లో కాల్పులకు తెగించిన సాయుధులు

### ముగ్గురు విద్యార్థులు అక్కడిక్కడే మృతి

న్యూఢిల్లీ, జూన్22(ప్రజాజ్యోతి): ఫిలిప్పీన్స్‌లో దారుణం జరిగింది. టాక్లోబన్‌లోని శాన్ హోసే నేషనల్ హైస్కూల్‌లో కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఇద్దరు సాయుధులు అక్రమంగా పాఠశాల ఆవరణలోకి ప్రవేశించి విద్యార్థులపై విచక్షణా రహితంగా తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ఐదుగురికి తీవ్రమైన బుల్లెట్ గాయాలు అయ్యాయి. ఫిలిప్పీన్స్‌లో కొద్దికాలంగా అక్రమ ఆయుధాల చలామణి పెరిగిపోయింది. దీంతో ఇటీవల తుపాకీ సంబంధిత నేరాలు సర్వసాధారణం అయిపోయాయి. అయితే, పాఠశాలల్లో కాల్పులకు

మిగతా 12లో..

# ఓట్, సీట్ చోరీలో బీజేపీ నిమగ్నం

### సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం

### ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం

### బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసీ చీఫ్ మహేశ్

హనుమకొండ,జూన్22(ప్రజాజ్యోతి): సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా

మిగతా 2లో..



## ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

### భార్యాభర్తలతో పాటు, మరో ఇద్దరి మృతదేహాలు గుర్తింపు

నల్లగొండ,జూన్22(ప్రజాజ్యోతి): నల్లగొండ పట్టణంలోని తెలంగాణ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో నలుగురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతుల్లో భార్యాభర్తలు సుల్తాన్, హసీనా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

మిగతా 12లో..

## భూపాలపల్లి జిల్లాలో దుర్ఘటన

### వాహనాలు తనిఖీ చేస్తుండగా దూసుకొచ్చిన లారీ

### డిటివో వెంకన్న అరక్కడిక్కడే మృతి

జయశంకర్ భూపాలపల్లి,జూన్22(ప్రజాజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండలం చెల్పూరు శివారులో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. రవాణా శాఖ కార్యాలయం ఎదుట జిల్లా రవాణా అధికారి డీటీఓ వెంకన్న వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, బొగ్గు లోడుతో వెళ్తున్న ఓ లారీ అదుపుతప్పి ఆయనపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకన్న మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.



# చిట్టినాయుడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

- ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా
- వర్ధన్నపేట కార్యకర్తల భేటీలో కేటీఆర్ హెచ్చరిక
- ఇందిరమ్మ రాజ్యాం..ఇంటింటా సంక్షోభం
- ప్రజలను విస్మరించి పార్టీ పెద్దల కోసం పాలన
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు



వరంగల్,జూన్22(ప్రజాజ్యోతి): వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని మర్చిపోం.. మనమీద కేసులు పెట్టినోడిని మరిచిపోం. మనతో నిలబడినోళ్లను కూడా మరిచిపోమన్నారు. తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది.. పక్కా విడిచిపెట్ట. రిటైరైనా పారిపోయినా సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. ఎవడెవడైతే మా కార్యకర్తలను సతాయించిండో ఒక్కొక్కడిని వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది.. వదిలిపెట్టే సమస్యే లేదన్నారు. ఇది నేనేం ఊరికే చెప్పడం లేదు.. గుర్తు పెట్టుకోండి. కానీ

మిగతా 2లో..

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

### జిల్లాకో మండలంలో ఇంటిగ్రేటెడ్ భూభారతి అమలు

### ఏడాది కాలంలో 3.65 లక్షల పాస్‌బుక్‌ల జారీ

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,జూన్ 22(ప్రజాజ్యోతి): రైతు భూమికి చట్టబద్ధమైన రక్షణ, స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన !

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఆందోళన నెలకొంది. చినుకు పడడమే కష్టంగా మారింది. నైరుత ప్రవేశించినా చుక్కనీరు చిక్కలేదు. భూములు తడవలేదు. వ్యవసాయం పూర్తిగా పడకేసింది. నదులు నోరెళ్లబెట్టాయి. భూగర్భజలాలు అడుగంటాయి. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సాగు ఎలా ఉన్నా తాగునీటికి తీవ్ర కటకట ఏర్పడేలా ఉంది. కృష్ణా,గోదావరి నదులు వట్టిపోయాయా అన్నట్లుగా మారాయి. ఈ పాటికి గోదావరిలో ఎగువ నుంచి నీరు వచ్చేది. దీంతో సాగు సాగేదెలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతుల కోణంలో చూస్తే పరిస్థితి అంత సులభంగా కనిపించడం లేదు. గతంలో కొన్ని ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్ అనిశ్చితి, ధరల హెచ్చుతగ్గులు, కనీస మద్దతు ధర అమలులో ఎదురైన సమస్యలు రైతుల్లో సందేహాలను పెంచుతున్నాయి. వరికి ఉన్న మార్కెట్ భరోసా ఇతర పంటలకు లేదనే భావన రైతుల్లో కనిపిస్తోంది. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో పంటల ఎంపికపై తీసుకునే నిర్ణయాలు విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని వాతావరణ శాఖ తెలియచేస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై ప్రభావం ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. అయితే వాతావరణ పరిస్థితులు నిరంతరం మారుతుంటాయని, రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితిలో మెరుగుదల సంభవించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమని నిపుణులు చెబుతున్నారు. తెలంగాణ రైతాంగం ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా మృగశిర కార్తెతో పాటు ఖరీఫ్ సీజన్‌పై ఆశలు పెట్టుకుంది. జూన్ తొలి వారం నుంచే నాగలి పట్టి, నారుమళ్లు పోసి, విత్తనాలు సిద్ధం చేసుకున్న రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. అయితే సాధారణంగా కనిపించే నైరుతి వర్షపాత చురుకుదనం ఈసారి అనేక ప్రాంతాల్లో కనిపించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. వాతావరణ మార్పుల కారణంగా నైరుతి రుతుపవనాల పురోగతిపై ప్రభావం చూపుతున్నాయి. భారత వాతావరణ శాఖకు సంబంధించిన గణాంకాలను ఉటంకిస్తూ ప్రచురితమైన నివేదికల ప్రకారం, వ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. దేశంలోని పలు రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్య మవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రకృతి ప్రభావంతో పాటు జల నిర్వహణ సామర్థ్యం, నీటి నిల్వల వినియోగం, సాగునీటి ప్రణాళికలు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో చర్చకు వస్తున్నాయి. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ వంటి అంశాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని మౌలిక వసతుల సమర్థ వినియోగం, రిజర్వాయర్ల నిర్వహణ, నీటి పంపిణీ వ్యవస్థల మెరుగుదల వంటి అంశాలు కూడా చర్చలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై సాంకేతిక, ఆర్థిక, పరిపాలనా కోణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితి ఒకవైపు వాతావరణ ప్రభావాన్ని గుర్తు చేస్తే, మరోవైపు నీటి వనరుల దీర్ఘకాలిక నిర్వహణ ఎంత కీలకమో కూడా స్పష్టం చేస్తోంది. వర్షాలు ఆలస్యమవడం, సాధారణ స్థాయిలో లేకపోవడం వంటి పరిస్థితులు కొత్తవి కావు. అయితే వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళిక, శాస్త్రీయ వ్యవసాయం, సమర్థవంతమైన జల నిర్వహణ మరింత కీలకంగా మారాయి. ప్రభుత్వం, వాతావరణ నిపుణులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాలు, స్థానిక సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. రైతులకు సమయానుకూల సమాచారం, పంటలపై శాస్త్రీయ మార్గదర్శకాలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలు రాబోయే రోజుల్లో కీలకపాత్ర పోషించనున్నాయి. ప్రకృతి సవాళ్లను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాకపోయినా, వాటి ప్రభావాన్ని తగ్గించే ముందస్తు చర్యలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. అందుకే ఆందోళన కంటే అప్రమత్తతకు, విమర్శల కంటే కార్యాచరణకు, నిరాశ కంటే ముందుచూపుకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. నీటి లభ్యతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరం ఉండే పొద్దుతిరుగుడు, పత్తి, మొక్కజొన్న, ఉల్లి వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ప్రభుత్వం సూచిస్తోంది. పరిమిత నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ సూచనలు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో
# సీఎం భేటీ

మొదటిపేజీ తరువాయి..

సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించగా.. తన వల్ల తెలంగాణకు రావాల్సిన ఏ ప్రాజెక్ట్ ఆగిపోలేదని కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అయితే, హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్ 2 అనుమతులు, పెండింగ్ నిధులపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ అరేంజ్ చేయాలని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ కోరారు. సీఎం అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి.. సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మీటింగ్ సెట్ చేశారు. ఈ సమావేశంలో ఆయన కూడా పాల్గొన్నారు. ఉప్పు నిప్పులా ఉన్న ఇద్దరు నేతలు ఒకే గదిలో కూర్చొని చర్చించడం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## నటుడు చిరంజీవితో బిజెపి అధ్యక్షుడు రామ్ భేటీ

హైదరాబాద్,జూన్22(ప్రజాజ్యోతి):తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చిరంజీవి, అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాల్లో బిజీ అయిన ఆయన మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా? అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యంగా బీజేపీతో ఆయన సాన్నిహిత్యం పెరుగుతుందా అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. చిరంజీవి తమ్ముడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్‌కు బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో చిరంజీవి-బీజేపీ భేటీకి మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

## ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు
# పూర్తి సహకారం

మొదటిపేజీ తరువాయి..

తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

# చిట్టినాయుడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి..

రమేశన్న (ఆరూరి రమేశ్) వీడు మంచోడేనే అన్నా అని మళ్లా వారిని తీసుకొని రావొద్దని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను ఆదుకుంటే... కాంగ్రెస్ నేతలు వారి పెద్దలను చూసుకుంటున్నారని, పార్టీ వర్కింగ్ విమర్శించారు. మడికొండలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్, సోషల్ మీడియా శిక్షణా తరగతుల కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని.. పంటల కొనుగోలు విషయంలో రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని



ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో రాజకీయం దిగజారిపోయిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చెప్పిన అబద్దాలను నమ్మి.. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టంకట్టారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా సంక్షోభమని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి రెండున్నరేళ్లు అయ్యిందని... అయినా ప్రజల మమకారం పోలేదని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రమంతటా గులాబీ జెండా రెపరెపలే కనిపిస్తున్నాయన్నారు. 'అధికారం ఎవరికీ శాశ్వతం కాదు... అధికారం మనకు మాత్రమే సొత్తు అనుకోవద్దు. ప్రజలకు మేలు చేస్తారేమో అని ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు' అని చెప్పారు. దేశం మొత్తం కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుందని.. కానీ 420 హామీలు ఇవ్వడంతో తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారన్నారు. మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. బాండ్ పేపర్లు ఇచ్చి, పథకాల వరద పారిస్తామన్నారని తెలిపారు. సీఎం రేవంత్ నోరు తెరిస్తే బూతుల బురద తప్ప... అభివృద్ధి ఏమీ లేదని మండిపడ్డారు. కండలు తిరిగిన ఉస్తాదు అయినా మూడు నెలల్లోనే పిల్లలను పుట్టిస్తారా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. మూడు నెలల్లోనే పిల్లలు పుట్టరని తెలుసని, కానీ 30 నెలల్లో పుట్టకపోతే ఏమనాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలనలో బూతుల మోతలు, పచ్చి అబద్దాలు తప్ప ఏమీ లేవని మాజీ మంత్రి విమర్శించారు. ఢిల్లీ చేతుల్లో పాలన పెడితే నష్టం తప్పదని మొదటినుంచీ చెబుతున్నామని అన్నారు. వంద సార్లు ఢిల్లీకి పోయిన సీఎం రేవంత్.. రాష్ట్రానికి వంద పైసలైనా తెచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే.. డబ్బుల సంచులన్నీ ఢిల్లీకి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతుబంధు ఎగొట్టి, యూరియా కోసం లైన్‌లలో నిలబడే పరిస్థితికి రైతులను తీసుకొచ్చారన్నారు. 30 నెలల్లో వినాశనం జరిగిందని.. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఓట్, సీట్ చోరీలో బీజేపీ నిమగ్నం



మొదటిపేజీ తరువాయి..

సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళ్తున్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## భారత్ అభివృద్ధిని చూసింది

మొదటిపేజీ తరువాయి..

ఉద్వేగానికి లోనయ్యే దేశం కాదన్నారు. 'భారత్ అభివృద్ధిని చూసింది. విధ్వంసాన్ని కూడా ఎదుర్కొంది. క్షణిక సంఘటనలతో అస్థిరపడిపోం. వీటన్నింటినీ తట్టుకొని నిలబడిన చైతన్యం మనది. వేల ఏళ్ల నాగరికత



అనుభవాన్ని మోస్తున్నాం. ఎంతో నమ్మకంతో, బాధ్యతతో చెబుతున్నా. నేడు భారత్ చేస్తున్న ప్రతి పని, తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న చర్యలు రాబోయే వెయ్యి సంవత్సరాల దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాయి' అని మోదీ వివరించారు. ఈ సందర్భంగా మోదీ ధర్మం గురించి కూడా ప్రస్తావించారు. ధర్మం అంటే కర్తవ్యం, న్యాయం, సంభాషణ, కరుణ వంటి విలువల సమాహారం అని చెప్పారు. భారతదేశం శక్తిని ఇదే దృక్పథంతో, ఇదే కోణంలో చూస్తుందని వివరించారు. ఇటీవల జీ7 సదస్సులో పాల్గొని వచ్చిన విషయాన్ని మరోసారి గుర్తు చేసిన మోదీ– ప్రపంచ దేశాలన్నీ నేడు భారత్‌కు ఉన్న ప్రాధాన్యతను గుర్తిస్తున్నాయని చెప్పారు. 'నేటి భారతదేశానికి నేషన్ ఫస్ట్ అనేదే ప్రథమ ప్రాధాన్యం, మార్గదర్శక సూత్రం అని ప్రపంచంలోని ప్రతి దేశం, అంతర్జాతీయ నేతలు స్పష్టంగా అర్థం చేసుకున్నారు.' అని మోదీ వ్యాఖ్యానించారు. గత 12 ఏళ్లలో భారత్ సాధించిన ప్రతి విజయం వెనుకా ఈ సూత్రమే ఉందని, దేశ ప్రజలంతా తమ విధుల్ని సక్రమంగా నిర్వహించడం వల్లే అన్ని కార్యక్రమాలు విజయవంతమయ్యాయని కొనియాడారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. రాజ్యాంగం పేరుతో నేడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నవారు గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో పేదల పరిస్థితిని పట్టించుకోలేదని మోదీ ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం గురించి ప్రస్తావించినందుకే ప్రజలు ప్రాణాలు కోల్పోయిన సందర్భాల్లోనూ కాంగ్రెస్ నేతలు అప్పుడు మౌనంగా ఉన్నారని ఆరోపించారు. 2014 తర్వాత తమ ప్రభుత్వం 'నేషన్ ఫస్ట్' భావనతోనే ముందుకు సాగిందని తెలిపారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లోనూ భద్రతతో పాటు ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పరిస్థితులు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయన్నారు. బస్తర్‌లో ఒకప్పుడు బాంబులు, తుపాకుల సంస్కృతి ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు క్రీడలకు కేంద్రంగా మారిందన్నారు ప్రధాని. బస్తర్ ఒలింపిక్స్‌లో లక్షలాది యువత పాల్గొంటున్నారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు పెరగడం అనేది అసంతృప్తిని సూచించదని, ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని మోదీ అన్నారు. ఈ సందర్భంగానే మోదీ కాంగ్రెస్ పార్టీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ప్రజలే కాదు కాంగ్రెస్ పార్టీ కూడా మోదీజీ ఇది చేయాలి. అది చేయాలని చెబుతోంది. ఎందుకంటే ఎవరు చేస్తారని నమ్మకం ఉంటే వారినే ప్రజలు ఆశ్రయిస్తారు. అదే నమ్మకం ప్రజల్లోనూ, ప్రత్యర్థుల్లోనూ ఉంది' అని మోదీ చమత్కరించారు. ఇదే సమిట్‌లో పాల్గొన్న జోహో ఫౌండర్ శ్రీధర్ వేంబును ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. దేశ అవసరాల్ని అర్థం చేసుకొని 'నేషన్ ఫస్ట్' అనే భావనతో పనిచేసే పారిశ్రామిక వేత్తలు సంస్థల్ని మాత్రమే కాదు, దేశాన్ని కూడా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ఇటీవల ఫ్రాన్స్‌లో వివాటెక్ ప్రదర్శనలో జోహో స్టాల్ వద్ద భారీగా యువత గుమిగూడటాన్ని తాను ప్రత్యక్షంగా చూశానని, యూరప్ యువత జోహో గురించి తెలుసుకునేందుకు చూపిన ఆసక్తి తనకు చాలా గర్వంగా అనిపించిందని మోదీ అన్నారు. భారత సంస్థలు ప్రపంచ వేదికలపై ఇలా ప్రత్యేకంగా గుర్తింపు పొందుతుండటం దేశ ఆవిష్కరణ శక్తికి నిదర్శనం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## బ్రిటన్‌లో మరోసారి రాజకీయ అస్థిరత

మొదటిపేజీ తరువాయి..

కీర్ స్టార్మర్ 2024లో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ పేలవమైన ప్రదర్శన మాత్రమే ఇవ్వడం, మేకర్‌ఫీల్డ్ పార్లమెంటరీ ఉపఎన్నికలో బర్న్‌హామ్ ఘన విజయం సాధించడంతో స్టార్మర్ నాయకత్వంపై ప్రశ్నలు వస్తున్నాయి. ఎప్‌స్టీన్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన స్నేహితుడు పీటర్ మాండెల్సన్‌ను అమెరికాలో యూకే రాయబారిగా నియమించాలనే స్టార్మర్ నిర్ణయంపైనా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను ప్రధాని పదవి నుంచి వైదొలగాలని సహచర మంత్రులతోపాటు సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయినప్పటికీ తాను పదవి నుంచి వైదొలిగే ప్రసక్తే లేదని వాదిస్తూ వచ్చిన స్టార్మర్.. తాజాగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. మరోవైపు, బ్రిటన్ ప్రధానిగా కీర్ స్టార్మర్ రాజీనామా చేస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వలసలు, ఇంధన విధానాల్లో వైఫల్యాలే అందుకు కారణమని తన పోస్టులో ఆయన పేర్కొన్నారు.

## మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

మొదటిపేజీ తరువాయి..

భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుజాగ్రత్త చర్యగా క్రిమియాలో సోమవారం జరగాల్సిన అన్ని బహిరంగ కార్యక్రమాలను అధికారులు రద్దు చేశారు. సాధ్యమైనంత వరకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ఇంధన సదుపాయాలు, చమురు శుద్ధి కేంద్రాలపై కీవ్ దాడులు చేయడంతో క్రిమియా ప్రాంతంలో ఇంధన సరఫరాకు తీవ్ర అంతరాయం నెలకొంది. దీంతో నగరవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్లలో ప్రజలకు, ప్రభుత్వేతర సంస్థలకు ఇంధన విక్రయాలను నిలిపివేశారు. విరామం ఇవ్వకుండా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకు పడుతుండడంతో మాస్కో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌లోని దక్షిణ ఒడెసా ప్రాంతంపై రష్యా చేసిన ప్రతిదాడుల్లో ఒకరు మరణించగా.. ముగ్గురు గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడుల్లో పలు వాహనాలు ధ్వంసమవ్వగా.. ఇంధన నిల్వ ట్యాంకులలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.

# సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో వేగం

మొదటిపేజీ తరువాయి..

సోమవార రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన 2025 ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 3.65 లక్షల పాస్‌బుక్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. తంలో పాస్‌బుక్ కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితులకు ముగింపు పలుకుతూ రైతు దరఖాస్తు చేసిన వెంటనే పాస్‌బుక్ అందే విధంగా వ్యవస్థను పారదర్శకంగా, వేగవంతంగా రూపొందించామని చెప్పారు. రైతు ఒక్కసారి దరఖాస్తు చేస్తే తిరిగి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సేవలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా వ్యవసాయ భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ జత చేసే నిబంధనను ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఐదు మండలాల్లో పరిస్థితులను మంత్రిగారు సమీక్షించారు. ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోందని అధికారులు వివరించగా, అక్కడి అనుభవాలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరలోనే రెండో దశలో ప్రతి జిల్లాకు ఒక మండలంలో అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో మరింత వేగం పెంచాలని మంత్రి గారు ఆదేశించారు. మొత్తం 9.25 లక్షల సాదాబైనామా దరఖాస్తులలో, ఇప్పటివరకు ఆరు లక్షల దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన దరఖాస్తులకు వచ్చే 15 రోజుల్లో నోటీసులు జారీ పూర్తి చేయాలని, ఆ తర్వాత 30 రోజుల గడువు ముగిసిన వెంటనే అర్హులైన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. త ప్రభుత్వం సాదాబైనామా అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దరఖాస్తులు స్వీకరించినప్పటికీ వాటి పరిష్కారానికి 2020 ఆర్వోఆర్ చట్టంలో సరైన నిబంధనలు లేకపోవడం వల్ల వేలాది మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తమ ప్రభుత్వం నిబంధనలను సవరించి దరఖాస్తుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టిందని తెలిపారు.

## ఆర్డీఎస్ నీటిపై రాజీలేదు

హైదరాబాద్,జూన్22(ప్రజాజ్యోతి): తెలంగాణ హక్కుల పరిరక్షణెళి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాపై రాజీ ఉండదని తేల్చిచెప్పారు. ఆర్డీఎస్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్, తుంగభద్ర డ్యామ్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. తుంగభద్ర జలాల వినియోగంపై తెలంగాణ హక్కులను బలంగా వినిపించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. తుంగభద్ర నీటి పంపిణీ అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఎగువ రాష్ట్రాల చర్యల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగు అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ట్రిబ్యునల్, బోర్డులు, అంతర్రాష్ట్ర సమావేశాల్లో తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని చెప్పారు. చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వాటా నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకునే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తేల్చిచెప్పారు. రైతుల సాగునీటి అవసరాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడి**



**ఖానాపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఎంపీడీవో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెల్లో నివసించే అర్హులైన పేదలందరికీ రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లను అందివ్వాలని తెలిపారు. రెండో దశలో మంజూరైన ఇండ్లు, దరఖాస్తుల పరిశీలన, అనుమతించిన ఇండ్లు, ఎంపీడీవో లాగిన్ ల నుండి కలెక్టర్ లాగిన్లకు పంపిన ఇండ్లు, తదితర వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. అనుమతుల ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. రోజు వారీగా సంబంధిత రిపోర్టులన్నీ తమకు అందజేస్తూ ఉండాలని వివరించారు. ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**- తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) జూన్ 22 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో క్రీడల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణి లతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో క్రీడారంగం తో పాటు మైదానాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ క్రీడా మైదానం కొరకు కేటాయించిన స్థలాన్ని మైదానం అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పన, కౌటాల మండల కేంద్రంలో గల మినీ స్టేడియం అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. అనంతరం క్రీడా శాఖ అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో గల క్రీడా మైదానం, ఆదర్శ క్రీడా పాఠశాల మైదానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలదేవి కు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు కార్యక్రమంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్, క్రీడ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 6,545 కేసుల పరిష్కారం

**- 83 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.73,67,714 తిరిగి అందజేత**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 22, జూన్ (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 6,545 కేసులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల బాధితులకు రూ.73,67,714 నగదు తిరిగి అందజేసినట్లు తెలిపారు . జూన్ 20న నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై దర్యాప్తులో ఉన్న, అలాగే కోర్టు విచారణలో ఉన్న కాంపౌండబుల్ కేసులను పరిష్కరించారు. ఇందులో ఐపీసీ కేసులు 637, ప్రత్యేక చట్టాలకు సంబంధించిన (ఎస్ఎల్ఎల్) కేసులు 46 పరిష్కరించబడ్డాయని, అదేవిధంగా ఈ–పెట్టి కేసులు 3,097, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 2,809, విపత్తు నిర్వహణ చట్టానికి సంబంధించిన ఈ–పెట్టి కేసులు 2 పరిష్కరించారు. ఈ విధంగా మొత్తం 6,545 కేసులు పరిష్కారమయ్యాయన్నారు .సైబర్ నేరాల విషయంలో కూడా బాధితులకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 76 సైబర్ నేర కేసుల్లో బాధితులకు రూ.27,35,072 తిరిగి అందజేయగా, సీసీఎస్ పోలీస్ స్టేషన్ రామగుండంలో నమోదైన 7 కేసుల్లో బాధితులకు రూ.46,32,647 నగదు తిరిగి అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ రెండు విభాగాల్లో కలిపి మొత్తం 83 కేసుల్లో బాధితులకు రూ.73,67,714 అందించినట్లు వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కరించబడ్డాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంతో ప్రజలకు సమయం, ధనం ఆదా అయ్యాయని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కేసుల పరిష్కారానికి సహకరించడం అభినందనీయమన్నారు. గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ చర్యల ఫలితంగా నిర్దేశించిన లక్ష్యానికి మించి కేసులు పరిష్కరించగలిగామన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించిన కమిషనరేట్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిరోజూ సమీక్ష నిర్వహించిన అధికారులు, కృషి చేసిన సిబ్బందికి త్వరలో రివార్డులు అందజేస్తామని తెలిపారు.

అలాగే కమిషనరేట్‌లో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతానికి సహకరించిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవా సంస్థలకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజూ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం





**- సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం**

**- జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**ఖానాపూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి పోలీస్ సమస్యలపై వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల అన్నారు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

### వాతావరణ మార్పుల కారణంగా జిల్లాలో..

# సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున సంబంధిత శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**- పల్స్ పోలియో, సీజనల్ వ్యాధుల నివారణపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం**


**మంచిర్యాల, 22, జూన్ (ప్రజాజ్యోతి):** వాతావరణ మార్పుల కారణంగా జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున సంబంధిత శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలని శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు .జిల్లా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం, వాతావరణ మార్పులతో వచ్చే సీజనల్ వ్యాధులు, వ్యాధి నియంత్రణ చర్యలపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం, టాస్క్ ఫోర్స్ మీటింగ్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, వైద్య అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై సమగ్ర ప్రణాళికలను రూపొందించారు. జిల్లాలో మొత్తం 459 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా ఐదు సంవత్సరాల లోపు ఉన్న 76,365 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పట్టణ ప్రాంతాల్లో 86 కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 353 కేంద్రాలు, గిరిజన ప్రాంతాల్లో 20 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 24 ట్రాన్సిట్ కేంద్రాలు, 24 మొబైల్ బృందాలు పనిచేయనున్నాయి. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లాలో సుమారు 1,836 మంది ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొననున్నారు. జూన్ 28న పోలియో కేంద్రాల్లో కార్యక్రమం నిర్వహించగా, 29, 30 తేదీల్లో ఇంటింటికి తిరిగి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు. అదేవిధంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి, ఐదు సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్, మున్సి పల్, ఐసీడీఎస్, డీఆర్డీఏ, రైల్వే, ఆర్టీసీ, ఐఎంఏ, ఎన్జీవోలు తదితర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల కారణంగా జిల్లాలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నందున సంబంధిత శాఖలన్నీ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు జిల్లా సమన్వయ కమిటీ చర్యలు చేపట్టాలని తెలిపారు. దోమల నియంత్రణలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులను భాగస్వామ్యం చేయాలని, గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు జిల్లా స్థాయిలో, ప్రతి మండల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు.

డెంగ్యూ కేసులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని, ప్రజల్లో భయాందోళనలు సృష్టించకుండా ప్రైవేట్ ఆసు పత్రులకు తగిన సూచనలు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు . ఈ సమా వేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా డిప్యూటీ కలెక్టర్, వైద్యాధికారులు, జిల్లా అధికా రులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డీపీహెచ్ఎన్ ఆర్ఎస్ పద్మ, నాందేవ్, శ్రీనివాస్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, అలాగే సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించే పోస్టర్లు, బ్యానర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూన్ 22 (ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో పలు సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన లింగ కృష్ణ తన టైల్స్, మార్బుల్ వ్యాపారానికి సంబంధించిన అన్‌లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు వసూలు చేస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాలకు చెందిన దోమల చంద్రశేఖర్ తన కుమార్తెను మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల నుంచి మంచిర్యాల వసతి గృహానికి బదిలీ చేయాలని దరఖాస్తు చేశారు. నెన్నెల మండలం కోనంపేట రైతులు సీఎం గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన చిలుక పద్మ తన శిథిలావస్థకు చేరుకున్న ఇంటి స్థానంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరగా, బెల్లంపల్లికి చెందిన మాగంటి సౌభాగ్యవతి భూభారతి పోర్టల్‌లో పాస్ పుస్తకం వివరాల సవరణ దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మందమర్రి మండలం అమరవాదికి చెందిన తోటపల్లి లత జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సాయం అందించాలని కోరారు. గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టె నరేందర్ బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ గ్రామ చెరువులపై అక్రమ ఆక్రమణలను తొలగించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు.

**పల్స్ పోలియో కార్యక్రమ పోస్టర్ల ఆవిష్కరణ :** అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన గోడ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారులతో కలిసి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 0--5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు, జిల్లా వ్యాప్తంగా 1,836 మంది సిబ్బంది 459 బూత్‌ల ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు . పోలియో వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమని, అనారోగ్యంతో ఉన్న పిల్లలకు కూడా ఇవ్వవచ్చని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి జనిత, కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాను పోలియో రహిత, ఆరోగ్యవంతమైన మంచిర్యాలగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సోన్ నూతన ఎంపీడీవోకి శాలువాతో సన్మానించిన పలు గ్రామాల సర్పంచులు



**సోన్, జూన్ 22(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రామకృష్ణ ను స్థానిక సర్పంచులు రాచకొండ సాగర్ పలు గ్రామాల సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి పదవి బాధ్యతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ జ్యోతి,సోన్ మండల పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**ఎమ్మార్వోకు హిందూ వాహిని వినతి**



**నేరడిగొండ, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** సకల జీవుల్లో పూజలందుకునే గోమాతను 'జాతీయ జంతువు'గా గుర్తించాలని కోరుతూ హిందూ వాహిని ఆధ్వర్యంలో సోమవారం నేరడిగొండ ఎమ్మార్వో కలీంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూ వాహిని సభ్యులు మాట్లాడుతూ.. ఆవు తల్లితో సమానమైనదని, తల్లిపాలు లేని ఎందరో చిన్నారులను ఆవు పాలు పోషించి బతికిస్తున్నాయని కొనియాడారు. హిందూ సంస్కృతిలో గోవుకు విశిష్ట స్థానం ఉందని, అటువంటి గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గోహత్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా బలమైన చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మార్వోను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో హిందూ వాహిని మండల సభ్యులు సోలంకి సాయికిరణ్, లింగం సార్, గోవర్ధన్, దశరథ్, రవీందర్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌లో రోడ్డు ప్రమాదంలో వైకుంఠపుర్ వాసి మృతి



**సారంగాపూర్, జూన్ 22,ప్రజా జ్యోతి :** మండలంలోని వైకుంఠాపూర్ గ్రామానికి చెందిన లగ్గం జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందరని తెలియడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.బతుకు తెరువు కోసం కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విదేశాలకు వెళ్లిన జగదీష్ ఇక తిరిగి రాడు అన్న వార్తతో భార్య కవిత,కుమారుడు వంశీ (14), కూతురు వైష్ణవి(12)కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ విషాద సంఘటనతో గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. కుటుంబానికి పెద్ద దిక్కు ఉన్న జగదీష్ అకాల మరణం వారి కుటుంబంలో తీవ్ర విశాదాన్ని నింపినదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసినారు. మృతదేయాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం, నాయకులు, చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# ముత్యంపేట పాఠశాలలో బుక్స్ బ్యాగులు పంపిణీ



**దండేపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ముత్యంపేట గ్రామంలో స్కూల్ పిల్లలకు సర్పంచ్ కుడిమేత తిరుపతి, ఉపసర్పంచ్ ఎండి.ఫయాజ్, గ్రామ పెద్దలు కలిసి స్కూల్ పిల్లలకు బుక్స్ బ్యాగులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు గవర్నమెంట్ పాఠశాలల్లో కూడా ప్రైవేట్ స్కూల్ దీటుగా విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముత్తే బాబు, వట్టి కుట్టి సుధాకర్, తోట రమణయ్య టీచర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**: ఏసీపీ వెంకటేశ్వర్లు**



**జైపూర్ జూన్ 22 ప్రజా జ్యోతి :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏసీపీ వెంకటేశ్వర్లు,ఎస్సై భూమేష్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య క్రీడలు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వాటి నిర్మూలనకు సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమతో పాటు కుటుంబ సభ్యులు స్నేహితుల్లో కూడా అవగాహన కల్పించి మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్, మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, అంబల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సమస్యలపై సమాధానం చెప్పాలి..

**- చైర్మన్ సునీల్ కుమార్‌కు సవాల్ విసిరిన బిఆర్ఎస్ నేత రాకేష్ రావు..**



**పరకాల, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ రావు తీవ్రంగా స్పందించారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమంటూ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి మాట్లాడే ముందు, ప్రస్తుతం పట్టణంలో ఉన్న పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, పూర్తి కాని అభివృద్ధి పనులపై ప్రజలకు వివరణ ఇవ్వాలని రాకేష్ రావు అన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన పనులను తమ ఘనతగా చెప్పుకోవడం కంటే, ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్మశాన వాటిక, వంద పడకల ఆస్పత్రిని, ఇలా చెప్పుకుంటూ పోతే పట్టణంలో చాలావరకు ఉన్నాయని, అభివృద్ధి అంశంపై ఎప్పుడైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజల సమక్షంలో వాస్తవాలను వెల్లడించేందుకు ముందుకు వస్తామని తెలిపారు. పరకాల అభివృద్ధిపై రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని రాకేష్ రావు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చైర్మన్ సునీల్ కుమార్ సవాల్‌ను స్వీకరించి, చర్చకు తేదీ, వేదికను ఖరారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుగా మాజీ ఎమ్మెల్యే పెద్ది

**- మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్**



**నర్సంపేట జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓర్వలేక అనవసర వివాదాలకు తెర లేపుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతుల విద్యుత్ సమస్యలు, గ్రామీణ మౌలిక వసతులను విస్మరించిన నాయకులు ఇప్పుడు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని వ్యతిరేకించడం విడ్డూరమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషితో ఆరు సబ్ స్టేషన్లు మంజూరై రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించే దిశగా చర్యలు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఇప్పల తండలో ప్రతిపాదిత సబ్ స్టేషన్ వల్ల రైతులకు లో-వోల్టేజ్ సమస్యలు తీరడంతో పాటు పలు గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందన్నారు.శీతల భవాని గుడి పేరుతో అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హితువు పలికారు.గుడి పక్కనే స్మశాన వాటిక,డంపింగ్ యార్డ్ ఏర్పాటైనప్పుడు మౌనంగా ఉన్న వారికి ఇప్పుడు మాత్రమే గుడి గుర్తుకు రావడం రాజకీయ స్వార్థానికి నిదర్శనం అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసి తీరుతామని గుడి పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని అన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో పడిపూజ మహోత్సవం





**నర్సంపేట జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణము లోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉత్తర నక్షత్ర 17వ జన్మదిన వేడుకలు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికీ 17 జన్మదిన వసంతాలు ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి ఘనంగా పడిపూజ మహోత్సవంతో మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం భక్తుల ఆదరణ అభిమానం అని తెలుపుతూ వరంగల్ వాస్తవ్యులు దేశు సంపత్ రాధిక దంపతులు పూర్తిస్థాయిలో పడిపూజ మహోత్సవం లో పాల్గొనగా ఆలయ అర్చకులు శివాంకిత్ ఫాన్స్ బృందం గురుస్వాములు పడిపూజ అలంకరణ ఏర్పాటు చేయగా ఆలయ అధ్యక్షులు జ్యోతి ప్రజలను తో గణపతి పూజ మొదలుకొని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు నిర్వహించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతం 18 కలశాల గంగాభిషేకం,చందనం విభూతి పాలు నెయ్యి తేనే పెరుగు లతో అభిషేకం నిర్వహించగా స్వామి వారిని పల్లకిలో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పదినిమిట్టాంబడి పై జ్యోతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించారు.జూలై 19 సంధ్యా పంచమి ఆదివారం అయ్యప్ప స్వామికి 18వ జన్మ దిన వేడుక నిర్వహణలో ప్రధాన జ్యోతి ప్రజ్వాలనలో భక్తులందరూ పాల్గొని ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ పడిపూజ బాధ్యులకు ఆలయం నుండి ఘనంగా సత్కరించి భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్ కోశాధికారి దొడ్డ రవీందర్,మాదారపు చంద్రశేఖరం,ఇరుకుల్ల వీరలింగం, పబ్బా రమేష్, దుబ్బా రమేష్, చెకిలం కృష్ణమూర్తి, శ్రీరాముల శంకరయ్య, శ్రీరాం కిరణ్, ఇరుకుల్లా శ్రీనివాస్,వజినేపల్లి శ్రీనివాస్,పాలకుర్తి శ్రీనివాస్ అనంతుల రామనారాయణ,దొడ్డ వేణు మనోహర్ ఆకుల ప్రభాకర్ మల్యాల రాజు ప్రవీణ్ ప్రతాపని శ్రీకాంత్ స్వాతి, సైఫా రవి సౌందర్య,గురుస్వాములు సంజీవరావు నాగరాజు,భజన బృందం,ఆలయ మేనేజర్ దేశి రాము ఆలయ కమిటీ బృందంతో మహిళలు భక్తులు,పాల్గొనడం జరిగింది.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ముమ్మర తనిఖీలు







**హసన్‌పర్తి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** మత్తు పదార్థాల రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం, పోలీసు శాఖ చేపడుతున్న చర్యల్లో భాగంగా హసన్‌పర్తి పరిధిలో సోమవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు, డాగ్ స్క్వాడ్ సంయుక్తంగా జాతీయ రహదారి--563తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో హసన్‌పర్తి సీఐ ఏ.మహేందర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డాగ్ స్క్వాడ్ దళం సహాయంతో కిరాణా దుకాణాలు, భోజనశాలలు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు లేదా రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, పోలీసు సిబ్బంది, డాగ్ స్క్వాడ్ దళ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో భవిష్యత్తును కాలరాయొద్దు - వంగర ఎస్సై దివ్య






**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి :** ఒకసారి డ్రగ్స్ మత్తుకు బానిసైతే జీవితమే అంధకారంలోకి జారిపోతుందని, క్షణిక ఆనందం కోసం యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వంగర ఎస్సై దివ్య హెచ్చరించారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా సోమవారం వంగరలోని పి.వి.ఆర్. రెసిడెన్షియల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్‌పిహెచ్‌ఎస్)ల్లో వంగర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఎస్సై దివ్య, నేటి యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని, అలాంటి యువశక్తి డ్రగ్స్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం శారీరకంగా, మానసికంగా, సామాజికంగా తీవ్ర నష్టాలను కలిగిస్తుందని వివరించిన ఆమె, ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సోల్జర్‌గా మారి సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని విస్తృతంగా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని డ్రగ్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను వివరించి, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా అందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1908, వాట్సాప్ నంబర్ 8712671111లను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలి

**- ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**- స్ట్రీట్ ఫుడ్ విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి**

**- ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలు,అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వీధి ఆహార విక్రయకేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సంబధిత అధికారులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు అధ్యక్షతన ఫుడ్ సేఫ్టీపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఆహార పదార్థాల తయారీ జరిగే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆహార పదార్థాల తయారీలో పనిచేసే సిబ్బందికి ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. హాస్టళ్లలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల నీటిని క్రమం తప్పకుండా పరీక్షించి, అవి భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వీధి ఆహార విక్రయ కేంద్రాలను ప్రతి వారం కనీసం 10 నుండి 15 వరకు తనిఖీ చేసి, ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం సంపత్ రావు, ఫుడ్ సేఫ్టీ అధికారి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్‌కు బదులుగా డిజిగ్నేషన్ బోర్డు...






**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారి హోదా పేరుతో అధికార వాహనంపై నెంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించకుండా డిజిగ్నేషన్ బోర్డుతో కవర్ చేసి తిరుగుతున్న ఘటన ములుగు జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లాలో ఓ జిల్లా స్థాయి అధికారి నిబంధనలు ఉల్లంఘించి వాహనంలో ప్రయాణించడంపై సామాన్య ప్రజలు ముక్కున వేలేసు కుంటున్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన ములుగు జిల్లాలో ఓ జిల్లా అధికారి..?

సంబంధిత అధికారి డిఆర్డిఓ విభాగానికి చెందినవారని స్థానికులు చెబుతున్నారు. వాహనంపై ముందు భాగంలో సాధారణంగా ఉండాల్సిన రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్ స్థానంలో DRDO / DRDA MULUGU అని ఎరుపు బోర్డు అమర్చడం గమనార్హం.ఇది మోటార్ వెహికిల్స్ చట్టానికి విరుద్ధమని నిపుణులు పేర్కొంటున్నారు.

**మోటార్ వెహికిల్స్ యాక్ట్ నిబంధనలు ఇలా.. :** మోటార్ వెహికిల్స్ యాక్ట్ ప్రకారం ప్రతి వాహనానికి రిజిస్ట్రేషన్ నెంబర్ స్పష్టంగా కనిపించాలి,నెంబర్ ప్లేట్‌ను కప్పివేయడం లేదామార్చడం చట్టరీత్యా నేరం.ప్రభుత్వ అధికారులు కూడా ఈ నిబంధనలకు అతీతులు కారని,నిబంధనలు పాటించవలసిన జిల్లా స్థాయి అధికారి ఇలా నిబంధనలను తుంగలో తొక్కడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

**వైట్ ప్లేట్ వాహనంపై వివాదం :** డిఆర్డిఓ పేరుతో సంబంధిత అధికారి ఉపయోగిస్తున్న వాహనం వైట్ నెంబర్ ప్లేట్ (ప్రైవేట్ వాహనం)కలిగి ఉండటం,అధికారిక విధుల కోసం,ముఖ్యంగా ఫీల్డ్ విజిట్స్ కోసం,ప్రభుత్వం ఇచ్చే వెహికల్ అలవెన్స్ పొందాలంటే ఎల్లో నెంబర్ ప్లేట్(టాక్సీ వాహనం) వాడాల్సి ఉండగా వైట్ ప్లేట్ వాహనాన్ని ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ ప్రజలు చిన్న తప్పు చేసినా జరిమానాలు వేస్తారు.కానీ అధికారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు,రవాణా శాఖ దృష్టి సారించి, వాహనంపై ఉన్న నెంబర్ ప్లేట్ వ్యవహారాన్ని విచారించాలని,నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,వాస్తవానికి నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనంలో డిఆర్డీఓ ఉన్నాడా.. లేక ఆ పేరుతో మరెవరైనా ఆ కారులో ప్రయానిస్తున్నారా..? అనేది ఉన్నత అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది.

# జిల్లాలో ఘోర ప్రమాదం..

- బొగ్గు లారీ ఢీకొని జిల్లా రవాణా శాఖ అధికారి మృతి
- వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ప్రమాదం





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. వాహనాలు తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు.వెంకన్న విధుల్లో భాగంగా సోమవారం ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ లారీ స్పీడుగా వచ్చి నేరుగా ఆర్టీవోను ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు జిల్లా రవాణా శాఖ అధికారిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. జిల్లా రవాణా శాఖ అధికారి మృతి తో జిల్లాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఇంతకుముందు భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ సంధాని ఇటీవలె జగిత్యాల జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందించిన వెంకన్న భూపాలపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలోనే ఇలాంటి విషాదకర ఘటన చోటు చేసుకోవడం పలువురి హృదయాలను కదిలింపజేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టాలు ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు

ఆదరి శ్రీనివాస్




**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి :** మండలంలోని ప్రభుత్వ భూముల్లో గత నాలుగు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న సుమారు 500 మంది భూమిలేని నిరుపేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేసి ఇంద్రమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కామ్రేడ్ ఆదరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 58 జీవో ప్రకారం దరఖాస్తులు చేసుకున్న పేదలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఎన్నికల హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆదరి రమేష్, బోడ బాలరాజ్, చుంచు కుమారస్వామి, సన్నీల్లా రవి, ఆరేపల్లి పుష్ప, ఆరేపల్లి కొమురయ్య, రాగుల చంద్రయ్య, మార్పు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరిగితేనే అధికారులు కదులుతారా?

**- పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని విద్యుత్ శాఖ**

**- ఇంటిపై నుంచి విద్యుత్ లైన్లు తొలగించాలని బాధితుడి విజ్ఞప్తి**



**భీమదేవరపల్లి జూన్ 22 ప్రజా జ్యోతి :** మండలం లోని మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన బుర్ర సంపత్ ఇంటి పై నుంచి త్రీఫేజ్ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వెళ్తున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామని వాపోతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో ఇంట్లో విద్యుత్ లీకేజీ ఏర్పడి, ఇనుప వస్తువులు తాకినా షాక్ కొడుతోందని చెబుతున్నారు. భారీ ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాతే అధికారులు మేల్కొంటారా అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాద ఘంటికలు మోగుతున్నా విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వీడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 18 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించు కోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# రైతులకు అండగా జిల్లా గ్రంథాలయ చేర్మెన్ మారుజోడు రాంబాబు



**రఘునాథపల్లి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** ఈరోజు రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామంలో రైతులు కెనాల్ కాలువ దాటి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్న రైతులు రాంబాబు అన్న ని కలవడం జరిగింది. రైతుల బాధను తెలుసుకుని వెంటనే కెనాల్ కాల్వ దగ్గరికి వెళ్లి పరిస్థితి చూడడం జరిగింది.పరిస్థితిని చూసి వెంటనే కెనాల్ కెనాల్ కాంట్రాక్టర్కి ఫోన్ చేసి కెనాల్ దగ్గరికి పిలిపించి వెంటనే పైపులు వేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడం జరిగింది. కాంట్రాక్టర్ అన్న మాట విని రెండు రోజులలో పని పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. వెంటనే పనులు పూర్తి చేస్తామని చెప్పడంతో రైతులు మారుజోడు రాంబాబు అన్నకి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, పేర్ని రవి, గబ్బేట గ్రామ సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్, యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, వార్డ్ నెంబర్లు తాలపెల్లి అశోక్, మహేష్ గౌడ్, జెట్టపోయిన సమ్మయ్య, పెండల సత్యనారాయణ, అనిల్, గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్ ఎన్నిక

కోదాడ టౌన్, జూన్ 22 ( ప్రజా జ్యోతి): ఏఐకేఎంఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కోదాడలో జరిగిన సూర్యాపేట జిల్లా రెండవ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కునుకుంట్ల సైదులు, ఉపాధ్యక్షులుగా అలుగుబెల్లి వెంకటరెడ్డి, కాశయ్య ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్ సహాయ కార్యదర్శులుగా దాసరి శ్రీనివాస్, కోట మధుసూదన్ రెడ్డి కోశాధికారిగా మేకల కనకారావులతోపాటు మరో 10 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం తో ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కొన్ని




తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కునుకుంట్ల సైదులు ,బొడ్డు శంకర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల మొండి వైఖరిని అవలంబిస్తూ క్రమంగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలకు పాల్పడు తున్నారని ఇది దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం జరుగుతుందని, దీనిపై ప్రజల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాల్సిన కర్తవ్యం ఉందని తెలియజేశారు. తొలకరి ప్రారంభమైన నేపథ్యంలో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో స్వైర వ్యవహారం చేస్తున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని, రైతాంగానికి ఉచితంగా విత్తనాలు, పురుగుమందులు ,ఎరువులు అందజేయాలని, రైతు భరోసాను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేసి వ్యవసాయానికి తోడ్పాటును అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతులను ఐక్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతన్న ను ఆదుకోవాలని ఈనెల 28 ,29 ,30 తేదీలలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## కూతురును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన ఉపాధ్యాయుడు !

– ప్రజా ప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

– జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు

మోత్కూరు, జూన్ 22 (ప్రజా జ్యోతి): మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎర్ర శంకర్ సోమవారం తన కుమార్తె ఎర్ర వర్షిణిని తను పని చేసే ప్రభుత్వ పాఠశాలలోనే ఆరవ తరగతిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం అభినందనీయమని అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వల్ల ప్రజలకు కూడా పాఠశాలపై విశ్వాసం కలుగుతుందని, ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం వారు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, శంకర్, రాంప్రసాద్, వెంకటయ్య, ప్రవీణ్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు

మోత్కూరు, జూన్ 22 (ప్రజా జ్యోతి): యువత మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.రవిచంద్ర రెడ్డి అన్నారు. నషా ముక్తి భారత్ కార్యక్రమంలో



భాగంగా మాదక ద్రవ్యాల నిరోధంపై సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోవిద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తాత్కాలిక ఆనందం కోసం మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని, విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఉన్నతి కోసం ఎన్నో ఆశలను పెట్టుకొని కళాశాలకు పంపుతున్నారని, వారి ఆశలను వమ్ము చేసి జీవితాలను బలి చేసుకోవద్దని హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో డ్రగ్స్ నిరోధంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ సిహెచ్ లింగస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే. నరసింహారెడ్డి, లెక్చరర్లు బి. పురుషోత్తం రెడ్డి, కే. శ్యామ్, వై. నర్సిరెడ్డి, డి.మంజుల, బి. నరసింహ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయించే వారిపై పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయాలి

మోత్కూరు, జూన్ 22 (ప్రజా జ్యోతి): ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు, ఎరువుల సరఫరాకు పాల్పడుతున్న వ్యాపారులపై పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం



మోత్కూర్ లో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రబి దాన్యం కొనుగోలు పక్రియ ఇప్పటికి పూర్తి కాలేదని విమర్శించారు. గత అనుభవాల దృష్ట్యా కల్తీ విత్తనాలు, నాశిరకం ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి కల్తీ సరుకుల విక్రయాలను అరి కట్టాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సబ్సిడీపై అందుబాటులో ఉంచి ఖరీఫ్ సాగుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నార్కట్ పల్లి రహదారి సమస్య గురించి కలెక్టర్ ను కలిసిన పాలకూరి రమేష్

నార్కట్ పల్లి, జూన్ 22 ( ప్రజా జ్యోతి): వర్షాకాలంప్రారంభమైన దృశ్య త్వరగా రహదారిని పూర్తి చేయాలని కోరడంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్, ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తొందరగా పూర్తి చేసేలా కృషి చేస్తానన్న కలెక్టర్ నార్కట్ పల్లిలో ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయినది. 2021 ఇట్టి రహదారి మరమత్తు పనులు ప్రారంభించారు. ఇప్పటికీ 5 సంవత్సరాలు కావస్తున్నది. కానీ ఇంత వరకు అట్టి రహదారి పనులు పూర్తి కాలేదు. పనుల సగం చేసి మధ్యలో నిలుపుదల చేసినారు. రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడి వాహనాల రాకపోకల తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నాయి. ముఖ్యంగా నార్కట్పల్లి బస్టాండ్ నుండి నల్గొండ వెళ్ళే ప్రధాన మార్గంలో రోడ్డు తవ్వి, పనులు పూర్తి చేయకుండా అసంపూర్తి వదిలి వేసినారు. దీంతో వర్షాలు వచ్చినప్పుడు వర్షం నీరు నిలిచి, ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. నిత్యం ప్రమాదాలు జరుగుచున్నాయి. ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. నార్కట్పల్లికి నిత్యం వందలాది మంది పేద ప్రజలు బస్టాండ్ నుండి కామినేని హాస్పిటల్కు వస్తుంటారు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.



## మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- యువత మత్తుకు బానిస కావద్దు
- నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ సతీష్
- ఘనంగా మాదక ద్రవ్య నిరోధక దినోత్సవం

నాగార్జునసాగర్,జూన్ 22 ప్రజా జ్యోతి: యువత మత్తు పదార్థాలకు బానిసలై మీ బంగారు భవిష్యత్తును అంధకారం లోకి నెట్టుకోవద్దు అని నాగార్జున




సాగర్ పట్టణ ఎస్ఐ సతీష్ అన్నారు, సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్య నిరోధక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని సాగర్ పట్టణ ఎస్ఐ ఆధ్వర్యం లో హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల శారీరక,మాన సిక ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు,విద్యార్థి దశలోనే క్రమ శిక్షణను అలవ రచుకుని,ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు,సమాజం నుండి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిం చడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎస్సై పేర్కొన్నారు,మీ పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసినా,అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి, మీ వివరాలను గోప్యంగా ఉంచుతాం అని అన్నారు,మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఎటువంటి అత్యవ సర సమాచారం లేదా సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1908 ను సంప్రదిం చాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, లలిత,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### జ్ఞాన నిలయాల్లో సరస్వతి దేవి కొలువుదీరడం శుభపరిణామం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

కోదాడ టౌన్, జూన్ 22 (ప్రజా జ్యోతి): చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ




పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ
పాఠశాలల్లో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పే ఆలయాలైన పాఠశాలల్లో సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనను, ఏకాగ్రతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందని పిలుపునిచ్చారు.
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ, పాఠశాలలో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులను, సభ్యులను ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ నీలా సత్యనారాయణ, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఎంఈఓ సలీం షరీఫ్, ఓరుగంటి కిట్టు, స్థానిక కౌన్సిలర్ సైది బాబు, చెన్నకేశవరావు, పందిరి సత్యనారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటరమణ, దేవరశెట్టి శంకర్రావు, సతీష్, సాయి, ప్రసాద్, ఓరుగంటి రమాదేవి, యధా రాణి, నాగలక్ష్మి, స్వాతి, సత్య, విజయలక్ష్మి,రంగారావు, కాలంగి వెంకటేశ్వర్లు, కందిబండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తా

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కోదాడ టౌన్, జూన్ 22 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని కోదాడ 34




వార్డ్ కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండు అన్నారు. సోమవారం వార్డులోని ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం నుంచి మంజూరైన పాఠ్యపుస్తకాలను వార్డు పెద్దలతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. సరైన మౌలిక వసతులు లేకపోవడం, పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడంతో వర్షం వచ్చినప్పుడు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమా, వెంకటరత్నం బాబు ల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిగురుపాటి శ్రీనివాసరావు, కాంపటి పుల్లయ్య, గుండె పంగు రమేష్, చీమ శ్రీనివాసరావు, కుడుముల లక్ష్మీనారాయణ,తిరుప్ ఎర్పుల, కర్ర శివా, కుడుముల రాంబాబు, కాంపాటి శివాజీ, ఎర్పుల శ్రావణ్, కుడుమల శ్రీనివాసరావు, కుడుముల తిరపయ్య, కుడుముల వంశీ, పంది పవన్, పంది శంకర్, కర్ల రాహుల్, కుడుముల కళావతి, కలకొండ సైదామ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి

మోత్కూరు, జూన్ 22 (ప్రజా జ్యోతి): జిల్లా స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం సోమవారం గ్రీవెన్ సెల్ లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో వ్యాపారస్తులు అక్రమార్జనకు అలవాటు పడి వినియోగదారులను మోసగిస్తున్నారని కలెక్టర్ కు వివరించారు. కొద్ది మొత్తంలో గ్యాస్ రేటు పెరిగిన సందర్భంలో తిను బండారాలు, హోటల్స్, స్వీట్స్ షాపులు, బేకరీలు, బిర్యాని సెంటర్లు అడ్డగోలుగా రేట్లు పెంచి వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. డిజిల్, పెట్రోలు లీటర్ కు పది రూపాయలు



పెరగడంతో వ్యాపారస్తులు అధిక మొత్తంలో నిత్యవసర వస్తువులు, కూరగాయలు కిరాణా సరుకులు, ఆటో చార్జీలు వ్యవసాయ సంబంధిత యంత్రాలు కిరాయి ధరలు అధిక మొత్తంలో రేట్లు పెంచి వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను కట్టడి చేయుటకు జిల్లా స్థాయిలో ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి వినియోగదారుల కు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఆయన వెంట భువనగిరి సినీ కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు కదారి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎన్ఎస్‌యూఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రామావత్ సేవా నాయక్

కొండమల్లేపల్లి, జూన్ 22: ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) రామావత్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ దేవరకొండ నియోజకవర్గ నాయకులు



రామావత్ సేవా నాయక్ మాట్లాడుతూ, మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్లను వెంటనే మూసివేయాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని పాఠశాల బస్సులపై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న స్టేషనరీ దందాను అరికట్టాలని కోరారు. ప్రతి తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా క్రీడా పీరియడ్‌లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు గుండాల రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుండి రైతు వేదికలో విత్తనమేళా

మిర్యాలగూడ, జూన్ 22,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండల రైతాంగానికి ఈ నెల 23నుండి 30 వరకు మిర్యాలగూడ రైతు వేదికలో విత్తన మేళా నిర్వహించబ డుతుందని మండల వ్యవసాయాధికారిణి ఎం.ఋష్యేంద్ర మణి తెలిపారు.విత్తనమేళాలో వ్యవసాయ అవసరాల కోసం విత్తనాలు, ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వం సిఫారసు చేసిన 8 సన్న రకాల వరి విత్తనాలు,పప్పు దినుసుల విత్తనాలు, నూనె గింజల విత్తనాలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డి.ఏ.పీ అందుబాటులో ఉంటుందని రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు అవసరమైన విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను పొందాలన్నారు. ఈ నెల 23 నుండి జరిగే విత్తన మేళా ను రైతులు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేళాలో మిర్యాలగూడ అసిస్టెంట్ డైరెక్టర్ కె. జగదీశ్వర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొంటారని తెలిపారు.



### కాంగ్రెస్ పార్టీ నూతన
## మండల అధ్యక్షులుగా చింతల కిషన్

● ప్రజల సేవకే అంకితం అంటూ నూతన అధ్యక్షులు చింతల కిషన్

ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) జూన్. 22
ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా తిర్మాన్ పల్లి గ్రామ సర్పంచ్ చింతల కిషన్ ను నియమించినట్లు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతనంగా అధ్యక్షులుగా నియామకమైన చింతల కిషన్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తనని అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,స్థానిక నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక





ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి సహకారంతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చూడడమే తమ ధ్యేయమన్నారు.మండలంలోని కార్యకర్తలతో కలిసిమెలిసి ఉంటూ ప్రజలకు సేవ చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. దీనికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకుల సహకారం ఉండాలన్నారు.నిరంతరం పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యమన్నారు.

### బిఎల్ఓలకు సూపర్వైజర్లకు
## శిక్షణ కార్యక్రమం నిర్వహించిన తాసిల్దార్ బాలయ్య

ఇందల్వాయి( ప్రజాజ్యోతి) జూన్. 22
ఇందల్వాయి తాసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ ఓ లకు సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడము జరిగినది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ఈనెల 25 నుండి జరిగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విజయవంతంగా చేయాలని కోరడం జరిగింది తేదీ ఒకటి ఏడు 1987 ముందు పుట్టిన వారు ఓటరు వారి యొక్క సొంత గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది అలాగే తేదీ ఒకటి ఏడు 87 నుండి 2 12 2024 మధ్యల పుట్టిన వారు రెండు గుర్తింపు కార్డులు అనగా ఓటర్ ది వాళ్ళ మదర్ లేదా ఫాదర్ గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది అలాగే రెండు 12 2004 తరువాత పుట్టిన వారు అతనిదివాళ్ల మదర్ ఫాదర్ ఇవ్వాలి అలాగే ఏంయుమరేషన్ జరుగు సమయంలో కొత్త ఓటర్ నమోదు పోలింగ్ స్టేషన్ మార్పు ఫారాలను అనగా ఫారం సిక్స్ కొత్త ఓటర్ కు అడ్రస్ చేంజ్ కు పామ్ 8 ఇవ్వబడును అని శిక్షణ కార్యక్రమంలో సంబంధిత బి ఎల్ ఓ లకు తెలపడం జరిగినది ఇట్టి శిక్షణ కార్యక్రమంలో





మాస్టర్ ట్రైనర్ వంశీ నాయక్ తహశీల్దార్ శైలజ గిర్ధవార్ ప్రవీణ్ సంబంధిత జిపిఓలు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదు సీఈఓపై విచారణ

● సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ ఆధ్వర్యంలో వివరాల సేకరణ

బాన్సువాడ ఆర్సీ, జూన్ 22, ప్రజాజ్యోతి
బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో)లో విధులు నిర్వహిస్తున్న సీఈఓపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. బీర్కూర్ గ్రామానికి చెందిన సింగనీ అశోక్ జిల్లా కలెక్టర్కు చేసిన ఫిర్యాదును పరిశీలించాలని జిల్లా సహకార అధికారి (డీసీఓ) రామ్మోహన్రావు ఆదేశాలు జారీ చేయడంతో, బాన్సువాడ సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ సోమవారం విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై ఫిర్యాదుదారు సింగనీ అశోక్ నుంచి పూర్తి వివరాలు సేకరించారు. సింగిల్ విండో వ్యవహారాలకు సంబంధించిన పలు ఆరోపణలపై



సంబంధిత సమాచారాన్ని నమోదు చేసి, వాస్తవ పరిస్థితులపై ఆరా తీశారు. విచారణ అనంతరం సేకరించిన వివరాలతో సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా సహకార అధికారి రామ్మోహన్రావుకు సమర్పించనున్నట్లు సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి విచారణ చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన
## విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నిజాంసాగర్ జూన్ 22 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రీ-ప్రైమరీ తరగతులు నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ తరగతులను ప్రారంభించి చిన్నారుల విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన ప్రీ-ప్రైమరీ తరగతి గదులను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విద్యా వాతావరణాన్ని పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా మమేకమై వారి అభిరుచులు, నేర్చుకునే విధానాల గురించి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పలకపై అక్షరాలు దిద్దించి విద్యా ప్రయాణానికి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాల్యదశలో అందించే విద్య పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. చిన్నారులకు ప్రారంభ దశ నుంచే నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారి మేధో వికాసం, వ్యక్తిత్వ వికాసం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు పట్టణ ప్రాంతాల స్థాయిలో విద్యా అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు, మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రీ-ప్రైమరీ విద్య ద్వారా చిన్నారుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంపొందడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత





విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. అచ్చంపేట్ గ్రామంలో ప్రారంభమైన ఈ ప్రీ-ప్రైమరీ తరగతులు గ్రామీణ ప్రాంత చిన్నారులకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయనున్నాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీవో శివకృష్ణ, ఎంఈఓ తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పండరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి సత్యశోధక్ నర్సయ్య ఔదార్యం

● తమ్ముడి జ్ఞాపకార్థం అన్నయ్య ఔదార్యం ● ప్రభుత్వ పాఠశాలకు రూ. 1.50 లక్షలతో ఆధునిక వంటశాల నిర్మాణం
● చదివిన బడి రుణం తీర్చుకున్న సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య

సిరికొండ ( ప్రజా జ్యోతి ) జూన్ 22
సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొత్తగా వెలిసిన కిచెన్ షెడ్ గోడలపై రెండు పేర్లు చెరగని అక్షరాలతో నిలిచాయి - రావుట్ల నర్సయ్య, రావుట్ల చిన్న నర్సయ్య. సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య, ఆయన తమ్ముడు రావుట్ల చిన్న నర్సయ్య ఈ ఇద్దరు సోదరులు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. రావుట్ల నర్సయ్య 1985--86 నుండి 1991--92 వరకు, రావుట్ల చిన్న నర్సయ్య 1989--90 నుండి 1994--95 వరకు ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇక్కడే చదువుకున్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత కూడా తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను, బాల్య జ్ఞాపకాలను మరువలేదు. 2020లో అనారోగ్యంతో తమ్ముడు చిన్న నర్సయ్య అకాల మరణం చెందడంతో, ఆయన జ్ఞాపకాలను శాశ్వతంగా నిలుపుకోవాలని అన్నయ్య రావుట్ల నర్సయ్య సంకల్పించారు. ఆ సంకల్పమే ఇప్పుడు విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా రూపుదిద్దుకుంది. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా, తమ్ముడి జ్ఞాపకార్థం రూ. 1,50,000 వ్యయంతో ఆధునిక





వంటశాల (కిచెన్ షెడ్) నిర్మించి పాఠశాలకు అందజేశారు.మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఈ వంటశాల ఎంతో ఉపయోగపడనుంది. వంట సామగ్రి, పాత్రలను భద్రపరిచేందుకు ప్రత్యేక స్థలం, వంట చేసేందుకు సౌకర్యవంతమైన గది, విద్యార్థులకు భోజనం వడ్డించేందుకు అనువైన ఏర్పాట్లతో ఈ వంటశాల నిర్మించబడింది.

**రావుట్ల నర్సయ్య మాటల్లో..**
"జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టి పెరిగిన గ్రామాన్ని, చదివిన పాఠశాలను మనిషి ఎన్నటికీ మరువకూడదు. మనం ఎంత చేసినా వాటి రుణం పూర్తిగా తీర్చలేం. నేడు నేను ఉన్న స్థితికి చేరుకోవడంలో ఈ పాఠశాల పాత్ర ఎంతో గొప్పది. తమ్ముడు లేని లోటును ఎప్పటికీ భర్తీ చేయలేను. కానీ ఆయన జ్ఞాపకం చిరస్థాయిగా నిలిచేలా, మన బడికి ఉపయోగపడే ఒక మంచి పని చేయాలనే ఆలోచనతో ఈ వంటశాలను నిర్మించాను. ఇది కేవలం ఒక నిర్మాణం కాదు... నేను చదివిన బడికి, నన్ను తీర్చిదిద్దిన గురువులకు అర్పించే చిన్న కృతజ్ఞత."

**"తమ్ముడి జ్ఞాపకాన్ని సేవగా మలిచి, చదివిన బడి రుణాన్ని కృతజ్ఞతగా తీర్చుకున్న రావుట్ల నర్సయ్య ఔదార్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం."**

### నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో
## మండల కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షుల నియామకం

● నూతన అధ్యక్షులకు ఎమ్మెల్యే డాఆర్ భూపతి రెడ్డి శుభాకాంక్షలు
● 7 మండలాలకు అధ్యక్ష పగ్గాలు ● పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచన
● కలిసికట్టుగా ముందుకు వెళ్ళాలి

నిజామాబాద్ రూరల్( ప్రజా జ్యోతి ) జూన్ 22
నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి రాష్ట్ర పార్టీ నాయకత్వం మండల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమించిన సందర్భంగా నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తరించి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.
ఈ సందర్భంగా నియమితులైన మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు:
డిచ్పల్లి మండలంలి - శ్రీ అంబర్ సింగ్ రాథోడ్
నిజామాబాద్ రూరల్ మండలం - శ్రీ మూత జనార్ధన్
జక్రాన్పల్లి మండలంలి - శ్రీ గడ్డం సంజీవ్ అలియాస్ గడ్డం సురేష్
ఇందల్వాయి మండలం - శ్రీ చింతల కిషన్ నేత
ధర్పల్లి మండలం - శ్రీ గాదె నరేష్
సిరికొండ మండలంలి - శ్రీ రోండ్ల గోవర్ధన్ రెడ్డి
పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి మరియు ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఆకాంక్షించారు. కాగా తమపై నమ్మకంతో అధ్యక్ష పగ్గాలు అప్పగించడం పట్ల ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డికి నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.



### ప్రభుత్వ పాఠశాలలను కుదించే
## నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

నిజామాబాదుప్రజాజ్యోతి జూన్ 22: అదనంగా నూతన సంక్షేమ హాస్టల్స్ నీ ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలను కల్పించాలి ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభించిన ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడంలో వైఫల్యంగా మారిందని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టల్స్ లలో సమస్యలకు నిలయంగా మారాయని వెంటనే సంక్షేమ హాస్టల్స్ ని మరమ్మత్తులు చేయాలని మరియు కేటాయించిన నిధులను విడుదల చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ భుజంగరావు గారికి వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ ని ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో ఇష్టానుసారంగా అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై డీఈవో ఎంఈఓ లు చర్యలు తీసుకుపోవడానికి కారణం ఏమిటని వారిని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు బాహటంగా పుస్తకాలు అమ్ముతున్న డీఈవో ఎంఈఓ లు చర్యలు తీసుకోకపోవడంలో మతలాబు ఏంటని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ పాఠశాలలను 27 వేల నుండి 4 వేలకు తగ్గిస్తామని అనడం హాస్యాస్పదం అన్నారు. ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులు లేరని మూసేస్తే భవిష్యత్తు విద్యార్థి లోకం ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక, జిల్లా కమిటీ సభ్యులు గోవింద నాయక్, రాజు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.






### స్వర్ణకార సంఘ
## సభ్యుల ఎంఆర్ఓకు వినతిపత్రం

బీబీపేట్ ప్రజాజ్యోతి జూన్ 22
బీబీపేట మండల కేంద్రంలో స్వర్ణకార సంఘం సభ్యులు మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని, జీవో 272ను సవరణ చేసి పటిష్టంగా అమలుపరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీ ల నుండి కాపాడాలని, 50సం.లు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత,నేత కార్మికులకు ఇచ్చే విధంగా రూ 5000 పింఛన్ మంజూరు చేయాలని ఇట్టి తమ కోరికలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, ఆర్ ఐ, స్వర్ణకార సంఘ అధ్యక్షులు రవీందర్ చారి, కార్యదర్శి సంతోష్ చారి, కోశాధికారి శ్రీనివాస్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



### సిరికొండ మండలం ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడిగా రొక్కం సంపత్ రెడ్డి



సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 22
సిరికొండ మండల ఉపసర్పంచుల పోరం అధ్యక్షుడిగా గడ్కోల్ ఉపసర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రొక్కం సంపత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఉపసర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు మండలంలోని ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అందర్నీ కలుపుకొని ఫోరం బలోపేతం చేస్తానని అన్ని గ్రామాల అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి సమస్యలు ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచులు రొండ్ల గోవర్ధన్ రెడ్డి, ధోని మోహన్, అయినాల శ్రీకాంత్, ఏనుగు రాజేందర్, అన్ని గ్రామాలకు ఉప సర్పంచ్లు పాల్గొన్నారు

# రైతు వేదికలలో 23న విత్తనమేళా

● రైతులందరూ సద్వినియోగ పరుచుకోండి
● మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్

సిద్దిపేట అర్బన్, జూన్ 22(ప్రజాజ్యోతి):- సిద్దిపేట అర్బన్ మండలంలోని రైతు వేదికలలో 23వ తేదీ మంగళవారం రోజున విత్తనమేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి బి శ్రీనాథ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విత్తనాలు ఎంపిక పంటల ప్రణాళిక ప్రభుత్వ సూచనలపై అవగాహన కార్యక్రమం ఉ ంటుందన్నారు. నాణ్యమైన విత్తనం ఎంపిక అధిక దిగుబడి కి మొదటి అడుగు అని విత్తనాల నాణ్యత సాగు పద్ధతులపై సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాల వివరాలు ప్రభుత్వ సూచించిన ఏడు రకాల సన్న వరి విత్తనాలపై అవగాహన కల్పించనునట్లు తెలిపారు. ఈ విత్తనమేళా కార్యక్రమానికి రైతులు ప్రజాప్రతినిధులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సభ్యులు విత్తన విక్రేతలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ విత్తనమేళా కార్యక్రమం సిద్దిపేట అర్బన్ మండలంలోని బక్రీ చెప్యాల, మిట్టపల్లి, ఎన్సాన్ పల్లి,పొన్నాల, మందపల్లి గ్రామాల్లోని రైతు వేదికలలో నిర్వహించనున్నట్లు రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# గ్రామీణ విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన
● దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి






దౌల్తాబాద్, జూన్ 22 : (ప్రజా జ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్యా అవకాశాలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రతిపాదిత తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దౌల్తాబాద్‌లో సుమారు రూ.24 కోట్ల వ్యయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైందని తెలిపారు. అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో ఈ విద్యాసంస్థను నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సెమీ రెసిడెన్షియల్ విధానంలో విద్య అందించేలా పాఠశాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా నగరాల్లోని విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. పాఠశాలలో స్మార్ట్ తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ లైబ్రరీ, క్రీడా మైదానాలు, విద్యార్థుల వసతి సదుపాయాలు వంటి ఆధునిక వసతులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ పాఠశాల ఏర్పాటుతో దౌల్తాబాద్ మండలంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థల పరిశీలన కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ రమణకుమార్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి రామస్వామి, మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, స్థానిక సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ-రమేష్, బండారు లాలూ, బొక్కల నాగరాజు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, గణేష్ పంచమి, ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి జనగామ మల్లారెడ్డి, బాల్‌శేఖర్ రెడ్డి, బోర్రోల్ల స్వామి, పంజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### తపస్పల్లి రిజర్వాయర్
# ముంపు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

● ఇరిగేషన్ డీఈకి వినతిపత్రం అందించిన రైతులు

కొమురవెల్లి, జూన్ 22(ప్రజా జ్యోతి):- తపస్పల్లి రిజర్వాయర్ ముంపు కారణంగా గత 20 సంవత్సరాలుగా భూములు నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని మత్స్య పారిశ్రామిక



సహకార సంఘం మాజీ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారీ డిమాండ్ చేశారు. కొమురవెల్లికి వచ్చిన ఇరిగేషన్ డీఈ అంజయ్య కు రైతుల తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తేలు ఇస్తారీ మాట్లాడుతూ రిజర్వాయర్ ముంపుతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిజర్వాయర్ పరిసర ప్రాంతాలను అధికారులు పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందించేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు. ఏఈ రహిమన్, కాలువల అసిస్టెంట్లు, డ్యాం సిబ్బంది వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఇరిగేషన్ డీఈ అంజయ్య మాట్లాడుతూ ముంపు బాధిత రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలకు గౌడ సంఘం భారీ ఏర్పాట్లు

● 11వ వార్షికోత్సవ మహోత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరణ




వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 22: వెల్దుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ 11వ వార్షికోత్సవ మహోత్సవాల ఆహ్వాన పత్రికలను సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా ఆవిష్కరించారు. జూన్ 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ ఆధ్యాత్మిక ఉత్సవాలకు సంబంధించిన వివరాలను గౌడ సంఘం సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా జరగనున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 28 (ఆదివారం) గ్రామదేవతలైన శ్రీ పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్లకు సాంప్రదాయ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడతాయి. జూన్ 29 (సోమవారం) ప్రత్యేక పూజలు, మహా హోమం, అనంతరం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. జూన్ 30 (మంగళవారం) శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాల సమర్పణ, అలాగే భక్తులను ఆధ్యాత్మికంగా అలరించే గావురంగం కార్యక్రమం నిర్వహించబడుతుంది. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాలలో భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు, కృపాకటాక్షాలు పొందాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.

### కౌడిపల్లిలో సీసీరోడ్డు
# పనులు ప్రారంభించిన సర్పంచ్ కృష్ణ గౌడ్

● రూ.16 లక్షల వ్యయంతో రామాలయం వీధిలో నిర్మాణ పనుల ప్రారంభం
● గ్రామంలో 100 శాతం సీసీ రోడ్లే లక్ష్యమని సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ వెల్లడి




కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్22 మండల కేంద్రం కౌడిపల్లిలో గ్రామాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామంలోని రామాలయం వీధిలో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో 100 శాతం సీసీ రోడ్ల నిర్మాణమే తన లక్ష్యమని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ రూపురేఖలు మారడంతో పాటు ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గ్రామానికి అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తూ కౌడిపల్లిని అభివృద్ధి పథంలో ముందంజలో నిలిపేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ గౌడ్, పీఆర్ఏఈ మారుతి, వార్డు సభ్యులు లక్ష్మీ శరత్, మక్బుల్, ప్రశాంత్, దేవేందర్, బొంతమ్మ సంగప్ప, నాయకులు రమేష్ గౌడ్, వెంకటేశ్వరరావు, రాగుల భూమయ్య పటేల్, సత్యనారాయణ గౌడ్, ఉడత రాజు గుప్తా, నాండ్ల వెంకటేశం గుప్తా, లక్ష్మణ్ యాదవ్, కౌడిపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు చంద్రం కిషోర్ గౌడ్, దర్జీ చంద్రం, పంచాయతీ కార్యదర్శి నాగేష్, కరోబార్ ఎల్లం, ధార అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో కొత్తచెరువు తండా

● ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు ● ప్రారంభానికి సిద్ధంగా పంచాయతీ కార్యాలయ భవనం
● ఆదర్శ తండా పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ మూడ్ ధన్ సింగ్ నాయక్






కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్22 మండల పరిధిలోని కొత్తచెరువు తండా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుంచి తండా సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ మూడ్ ధన్ సింగ్ నాయక్ అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే తండాలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన ధన్ సింగ్ నాయక్ తన సొంత నిధులతో రెండు బోర్లు వేయించి ప్రజల దాహార్తిని తీర్చారు. అంతేకాకుండా రూ.2 లక్షల వ్యయంతో మినీ వాటర్ ట్యాంక్ నిర్మించి తాగునీటి సరఫరాను మెరుగుపరిచారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.10 లక్షల నిధులతో పాఠశాల ప్రహరీ గోడను నిర్మించగా, రూ.4 లక్షల వ్యయంతో తండాలో సీసీ రోడ్లను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉ పశమనం కలిగింది. తండాలో పంచాయతీ కార్యాలయ భవనం లేకపోవడంతో రూ.20 లక్షల నిధులు మంజూరు చేయించి నాణ్యత ప్రమాణాలతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రస్తుతం భవనం పూర్తిగా ముస్తాబై ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని సర్పంచ్ ధన్ సింగ్ నాయక్ తెలిపారు. అదేవిధంగా, తండా ప్రజలకు ఇబ్బందికరంగా మారిన 33 కేవీ విద్యుత్ లైన్‌ను తన సొంత నిధులతో మార్చించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని, తండాకు మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని మౌలిక సదుపాయాలను దశలవారీగా కల్పించి కొత్తచెరువు తండాను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సర్పంచ్ మూడ్ ధన్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ కృషితో కొత్తచెరువు తండా అభివృద్ధికి నూతన రూపు సంతరించుకుంటోందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

# మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

● కనీస వేతనం 26000/- రూపాయలు ఇవ్వాల్సిందే
● సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలోకి వెళ్తాం - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామిని గోపాలస్వామి




సిద్దిపేట అర్బన్, జూన్ 22(ప్రజాజ్యోతి):- ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాల్ స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న వారందరికీ పర్మినెంట్ చేస్తామని గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తికావస్తున్న నేటికీ వాటి ఊసే ఎత్తడం లేదన్నారు ఇప్పటికీ జీఓ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు కేటగిరి వారిగా 16,500/-, 19500/-, 22000/- వేల రూపాయలు వేతనాలు వస్తున్నప్పటికీ రాష్ట్రంలో వేతనాలు పెంచామంటూ ముఖ్యమంత్రి చెప్పడం కార్మికులని మోసగించడం తప్ప మరొక కాదని తెలిపారు ఇప్పటికైనా మున్సిపల్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారికి ఈలోపు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో శాశ్వతంగా పనులు బంద్ పెట్టి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ జిల్లా అధ్యక్షుడు గుర్రం నరసింహులు సిద్దిపేట మున్సిపల్ అధ్యక్షుడు రాజయ్య గజ్వేల్ మున్సిపల్ కార్యదర్శి కుమార్ మున్సిపల్ వర్కర్స్ పసక నరసింహులు బాలయ్య సత్యం బాల నరసయ్య విజయ వినోద కవిత తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వరి పంటలు తగ్గించి పునాస పంటలపై దృష్టి పెట్టాలి

● ములుగు డివిజన్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్




ములుగు,జూన్ 22 (ప్రజాజ్యోతి) వరి వంగడాలపై ఏలినోవా ప్రభావం ఉండడం వల్ల వరి పంటలు తక్కువగా వేసి పునాస పంటలపై దృష్టి పెట్టాలని ములుగు డివిజన్ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం ములుగు వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డీలర్లకు విత్తనాలు,ఎరువులు,పురుగుల మందుల నాణ్యత నియంత్రణ నిబంధనల గురించి వివరించారు. నాణ్యత కలిగిన విత్తనాలు,ఎరువులు,పురుగుల మందులు రైతులకు అందించే విధంగా చట్టాల్లో నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని డీలర్లకు సూచించారు. క్రాఫ్ డైవర్సిఫికేషన్ కొరకు ప్రభుత్వం సూచించినటువంటి ఏడు రకాల సన్న వరి రకాలు మాత్రమే సాగు చేసే విధంగా రైతులకు డీలర్లు అవగాహన కల్పించాలని,ఏలినోవా ప్రభావం వల్ల వరి రకాల వంగడాలు తక్కువ వేసి వరికి ప్రత్యామ్నాయంగా పునాస పంటలపై రైతులు దృష్టి పెట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్గల్,జగదేవ్పూర్,మర్కుక్ వ్యవసాయ అధికారులు శేషయాని,వసంతరావు, రాము,ములుగు ఏఈఓ లోహిత్,డీలర్లు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి బలం





సిద్ధిపేట,జూన్ 22,(ప్రజాజ్యోతి) :ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విజయవంతం చేసిన సిద్దిపేట జిల్లా యంత్రాంగాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి అహ్మద్ నదీమ్ అభినందించారు. సోమవారం సిద్దిపేట ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ సమక్షంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మార్చి 16 నుంచి జూన్ 12 వరకు వివిధ శాఖలు నిర్వహించిన కార్యక్రమాల ఫోటో ప్రదర్శనను పరిశీలించి, ప్రజాపాలన ప్రణాళిక అమలులో చూపిన చొరవను ప్రశంసించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు, మండల సభల ద్వారా సేకరించిన సుమారు 19 వేల ప్రజా వినతులను వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానిక స్థాయిలో పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించి, విధానపరమైన నిర్ణయాలు అవసరమైన అంశాలను సంబంధిత ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా సామాజిక పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలోపేతమవుతుందన్నారు. జిల్లాలో అమలైన ఉత్తమ పద్ధతులు, సాధించిన విజయాలు, పెండింగ్ అంశాలు, వాటి పరిష్కార చర్యలతో కూడిన సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. సిద్ధిపేటలో విజయవంతంగా అమలైన కార్యక్రమాలను రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిపేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయని, ప్రత్యేక అధికారి సూచనలను అమలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారి నషా ముక్త్ భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి, సీపీఓ, అదనపు డిసిపి, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఉప సర్పంచుల సమస్యలపై, హక్కులపై పోరాడుతా



**- షాద్ నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షుడు ఎలుగని రాములు గౌడ్**

**- నూతన కార్యవర్గానికి ప్రత్యేక శుభాకాంక్షలు**

**- నూతన షాద్ నగర్ నియోజకవర్గం ఉప సర్పంచ్ల నూతన గౌరవ అధ్యక్షుడుగా ఎలుగని రాములు గౌడ్ ఎన్నిక**

**కొత్తూర్ జూన్ 22 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధితో పాటు ఉప సర్పంచుల సమస్యలపై, హక్కులపై పోరాడుతానని షాద్ నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షుడు ఎలుగని రాములు గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో 44 హోటల్లో నియోజకవర్గ ఉపసర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన షాద్ నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల గౌరవ అధ్యక్షుడు ఎలుగని రాములు గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షాద్ నగర్ నియోజకవర్గ ఉప సర్పంచ్ల హక్కుల సాధనకు నిర్విరామంగా పోరాటం చేస్తానని ఆయన చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని మండలంలోని ఉప సర్పంచులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం మోండా డివిజన్‌లోని ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీ పార్క్‌లో మొక్కలు నాటారు. అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరానికి ఆక్సిజన్ సిలిండర్ వంటిదని అన్నారు. వనమహోత్సవం స్ఫూర్తితో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కాలుష్య రహిత కంటోన్మెంట్ సాధన కోసం ప్రతి కుటుంబం తమ ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని, పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్వచ్ఛమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, హార్టికల్చర్ అధికారి అనీల్, మోండా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 2007లోనే అన్ని అనుమతులతోనే ఫంక్షన్ హాల్ నిర్మించాం

**- పాతది కూల్చి కొత్తది నిర్మిస్తున్నాం, ఇప్పుడు అడ్డుకుంటే ఎట్లా**

**- చెరువు అద్దులు ఏర్పాటు చేయాలని గతంలోని అనేకమార్లు అధికారులకు ఫిర్యాదు చేశా**

**- అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోతున్నారు**

**- ఇప్పుడు వచ్చి చెరువు ఎఫ్టీఎల్ అంటే అర్థం ఏమిటి**

**- ఫంక్షన్ హాల్ యజమాని గుర్రం అనంత రెడ్డి**

**- చెరువు ఎఫ్టీఎల్ ఏర్పాటు చేసే వరకు నిర్మాణం ఆపేయాలి**

**- ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు**







**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ రెవెన్యూ పరిధిలోని నరసింహ చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు రావడంతో సోమవారం ఇరిగేషన్ ఏఈ పవన్, జిహెచ్ఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఆఫీసర్ లాలప్ప, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహిపాల్ రెడ్డి, పవన్ కుమార్ లు చేరుకొని పనులు నిలిపివేశారు. ఇరిగేషన్, రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ పెద్ద గోల్కొండ రెవెన్యూ పరిధిలో నరసింహ చెరువు, ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు రావడంతోనే పనులు నిలిపివేశం అని ఇరిగేషన్ జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు తెలిపారు. చెరువు ఎఫ్టీల్ అద్దుబందులు ఏర్పాటు చేసే వరకు పనులు నిలిపివేయాలని నిర్మాణదారులకు తెలిపారు. ఎఫ్టీఎల్ పరిధిలో మట్టిని తొలగించాలని ఆదేశించారు. ఒకవేళ పనులు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ఫంక్షన్ హాల్ యజమాని గుర్రం అనంతరెడ్డి మాట్లాడుతూ..** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ రెవెన్యూ పరిధిలోని నరసింహ చెరువు పక్కన చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన గుర్రం అనంతరెడ్డికి సంబంధించిన రెండు ఎకరాల పట్టా భూమిలో 2007 సంవత్సరంలో అన్ని అనుమతులు తీసుకొని ఫంక్షన్ హాల్ నిర్మించామన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు ఎవరు అభ్యంతరం తెలుపని అధికారులు ఇప్పుడు వచ్చి ఎఫ్టీఎల్లో ఉందని చెప్పడం ఏమిటి అన్నారు. ఫంక్షన్ హాల్ శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చి అదే స్థానంలో చెరువు వైపు ఫంక్షన్ హాల్ స్థలం పట్టా భూమిని వదిలేసి మరి నిర్మాణాలు చేపడుతుంటే ఇప్పుడు రెవెన్యూ, ఇరిగేషన్, జిహెచ్ఎంసి అధికారులు వచ్చి ఎఫ్టీఎల్లో నిర్మాణాలు చేపడుతున్నారని పనులు నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. నరసింహ చెరువు సర్వే నెంబర్ 144 లో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. 2014లో హెచ్ఎండి అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో సర్వే చేయించి దాన్ని విస్తీర్ణాన్ని 35 ఎకరాలుగా ఎలా ప్రకటిస్తారు అన్నారు. దాన్ని సవాల్ చేస్తూ కోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇప్పటికీ అధికారులు చెరువు విస్తీర్ణం పై పూర్తిగా క్లారిటీ ఇవ్వలేదన్నారు.



## జూన్ 25 నుంచి ఇంటింటి ఓటరు సర్వే ప్రారంభం..





**పరిగి మండలంలో బిఎల వోలు, సూపర్వైజర్లు, బిఎల్ఏలకు ఎస్ఐఆర్-2026పై ప్రత్యేక శిక్షణ**

**పరిగి, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** జూన్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా పరిగి మండలంలోని బిఎల??వో, బిఎల్ఏ సూపర్వైజర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లకు సోమవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వికారాబాద్ ఆదేశాల మేరకు 54-పరిగి శాసనసభ నియోజకవర్గ పరిధిలో ఈ శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ఏఈఆర్ఒ, తహసీల్దార్ ప్రారంభించి, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఫారాల నిర్వహణ, ఇంటింటి సర్వే (హౌస్ టు హౌస్ ఇనుమరేషన్), అర్హులైన ఓటర్ల నమోదు, తొలగింపులు తదితర ఎన్నికల అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఇంటింటి సర్వేను సమర్థవంతంగా నిర్వహించి, ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఎలవో, బిఎల్ఏ సూపర్వైజర్లు, లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అనిల్‌బాబు, పరిగి మండల డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, మాస్టర్ ట్రైనర్లు రాజేష్ రాథోడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బంగారం దొంగను పట్టించిన సీసీ కెమెరా

**- నాలుగున్నర తులాల బంగారం రికవరీ**

**- పోలీసులకు కృతజ్ఞతలు చెప్పిన బాధితులు**

**- వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ పరమేశ్వర్**



**తాండూరు జూన్ 22 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని భద్రేశ్వర కాంప్లెక్స్ వద్ద గల ఓ ఇంటిలో దొంగతనం చేసిన నిందితుడిని తాండూరు పట్టణ పోలీసులు 24 గంటల్లోనే పట్టుకుని కటకటాలోకి నెట్టారు. తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని భద్రేశ్వర కాంప్లెక్స్ వద్ద గల ఓ ఇంట్లో నీ బీరువాలో దాచిపెట్టిన నాలుగున్నర తులాల బంగారంను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు రాజన్న అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అట్టి ఫిర్యాదును స్వీకరించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ దొంగతనం కేసును సీరియస్గా తీసుకున్నారు. దొంగతనం జరిగిన ఇంటికి సమీపంలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించడంతో దొంగతనం చేసిన చింతుపల్లి శ్రీకాంత్ తండ్రి జగదీష్ (లేట్) 31 సంవత్సరాల వ్యక్తిని 24 గంటలలోపు పట్టుకొన్నట్లు చెప్పారు. దొంగిలించిన నాలుగున్నర తులాల బంగారాన్ని నేరస్తుడి నుంచి రికవరీ చేయడం జరిగిందని చెప్పారు. అదుపులోకి తీసుకున్న నిందితుడిని జుడిషియల్ కస్టడీకి తరలించామని సీఐ వివరించారు. అనంతరం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ మాట్లాడుతూ నివాస ప్రాంతాలకు సమీపంలో ఎవ్వరైనా (అపరిచితులు) గుర్తుతెలియని వ్యక్తులు గాని, పదేపదే సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గుర్తు చేశారు. అదేవిధంగా ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో అందుబాటులో ఉన్న నమ్మకస్తులకు చెప్పడంతో పాటు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని గుర్తు చేశారు.

## గచ్చిబౌలిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం





**శేరిలింగంపల్లి,జూన్ 22 (ప్రజా జ్యోతి):** శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ), అనుబంధ విభాగం తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసి యేషన్ (టెఫా)తో కలిసి గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ యొక్క సుందరమైన సరస్సు తీరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించింది. నేహా శుక్లా ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఆ తర్వాత వివేక్ దేపల్లె నేతృత్వంలో ధ్యానం, శ్వాసక్రియ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ వెంకటరమణ మాట్లాడుతూ... ఒత్తిడితో కూడిన ఈ ప్రపంచంలో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత,భావోద్వేగ సమతుల్యత అత్యవసరం అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బలరాం బాబు మాట్లాడుతూ.. 6వ అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని,మన సభ్యులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే వేదిక అన్నారు. ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలితో కూడిన మన దైనందిన జీవితాల నుంచి లభించిన ఒక చక్కటి విరామం అన్నారు. యోగాను మన జీవన విధానంగా మార్చుకోవాలన్నారు. రోజువారీ సవాళ్లను మరింత చురుగ్గా,దృఢంగా, సమతుల్యతతో ఎదుర్కోవ డానికి ఇదొక గొప్ప అవకాశం అన్నారు. అన్నింటికంటే ఆరోగ్యకరమైన, సంతోషకరమైన, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి యోగా మనకు శక్తినిస్తుందన్నారు. సంపూర్ణ శ్రేయస్సు వైపు సాగే ఈ ప్రయాణంలో నిరం తర సాధనను మన దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా శిక్షకురాలు నేహా శుక్లా మాట్లాడుతూ యోగా అనేది ప్రపంచానికి, మానవాళికి భారతదేశం అందించిన కాలాతీతమైన అద్భుత కానుక అన్నారు. ఇది శరీరం, మనస్సు, ఆత్మల సామరస్యపూర్వక కలయిక అన్నారు. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, అంతర్గత సమతు ల్యతను సాధించడంలో ఈ సాధన ఎంతగానో సహాయపడుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రవి బురా, కోశాధికారి తౌఫిక్ ఖాన్, ఉపాధ్యక్షుడు వెంకటేష్, తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు కుమార్ రాజా, అంతర్జాతీయ యోగా దినోత్సవం 2026 కన్వీనర్ అజ్మత్ అలీ, కో కన్వీనర్ జిజ్ఞా మెహతా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తాం





**- షాద్ నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు "మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి"**

**- సంఘం అధ్యక్షుడిగా మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

**కొత్తూర్ జూన్ 22 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం అని షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు "మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి" స్పష్టం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచ్ ల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు చక్కని మహేష్ యాదవ్, కేశంపేట్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, కొత్తూరు మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిగూడ ఉప సర్పంచ్ మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డిని (మధురాపూర్) షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎలుగని రాములు గౌడ్ (మక్తగూడ), ప్రధాన కార్యదర్శులుగా గుడ్డోల అభినవ్ (ఎల్లికట్ట), ఈసునాతి గంగాధర్ (హాజీపల్లి), కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా ఎల్. గోపాల్ రెడ్డి (శ్రీనివాసులుగూడ), ఉపాధ్యక్షులుగా యారం రామిరెడ్డి (సుందరాపురం), ఆవుల సిద్దయ్య యాదవ్ (నర్సప్పగూడ), వెంకటేష్ గౌడ్ (లక్ష్మీదేవునిపల్లి) ఎన్నికయ్యారు. అలాగే కార్యనిర్వాహణ కార్యదర్శులుగా పత్లావత్ లోక్య నాయక్ (మదలాపూర్), చీర లక్ష్మయ్య (తాళ్లగూడ), కోశాధికారిగా సయ్యద్ జావిద్ (నేరెళ్లచెరువు), ప్రధాన సలహాదారులుగా కుంటల నరేష్ (బైరంపల్లి), సున్నాల గణేష్ (ఎస్‌బీ పల్లి) ఎన్నికయ్యారు.

**గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తాం :**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మల్కయ్యగారి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచ్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ల పాత్రను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తూ ప్రజాసేవకు అంకితభావంతో సేవలందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు ఉప సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

### భాజపాతోనే నా ప్రయాణం.. నిజానిజాలు

## త్వరలో బయటపడతాయి : రామకృష్ణ



**బోయిన్ పల్లి, జూన్ 22.(ప్రజా జ్యోతి) :** తన ఊపిరి ఉన్నంతవరకు భారతీయ జనతా పార్టీతోనే ఉంటానని, పార్టీ నుంచి బహిష్కరణ అంశం క్రమశిక్షణ కమిటీ పరిధిలో ఉందని, త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని కంటోన్మెంట్ భాజపా బహిష్కృత నేత, మాజీ కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ అన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, టిపిటి బకాయిల చెల్లింపుల విషయంలో హైకోర్టును ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కంటోన్మెంట్ బోర్డుకు రావాల్సిన టిపిటి బకాయిల చెల్లింపులపై ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించగా, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శికి హైకోర్టు ఫార్మ్-1 జారీ చేసినట్లు వెల్లడించారు. తాను 2023లో నామినేటెడ్ సభ్యుడిగా ఉన్న సమయంలో కూడా హైకోర్టును ఆశ్రయించగా, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రూ.80 కోట్ల బకాయిలను రాబట్టి కంటోన్మెంట్ అభివృద్ధికి వినియోగించినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు అయ్యే నిధులను రాష్ట్ర ఖజానాతో పాటు కంటోన్మెంట్ బోర్డుకు ఏకకాలంలో మళ్లిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. మడ్ ఫోర్ట్ గుడిసెల్లో నివసిస్తున్న పేద ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, భూ బదలాయింపు ప్రక్రియను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల పరిహారం ద్వారా సమకూరిన రూ.303 కోట్లను తీసుకువచ్చి కంటోన్మెంట్ ఖాతాలో జమ చేయించిన ఘనత కేంద్ర మంత్రులకే దక్కుతుందని రామకృష్ణ పేర్కొన్నారు.

## రైట్స్ ఇష్యూను ప్రకటించిన సుమీత్ ఇండస్ట్రీస్

**హైదరాబాద్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** సుమీత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం, రుణభారం తగ్గించడం, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు తీర్చడం, సోలార్ ప్రాజెక్ట్‌లో పెట్టుబడి పెట్టడం, విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చేందుకు రూ.199.75 కోట్ల రైట్స్ ఇష్యూను ప్రకటించినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రతీక్ ఆర్.జజు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కంపెనీ డైరెక్టర్ల బోర్డు రూ.16.84 కోట్ల పూర్తి చెల్లింపు ఈక్విటీ షేర్ల జారీకి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఈ రైట్స్ ఇష్యూ ద్వారా బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్ బలోపేతం కావడంతో పాటు పీవోవై, ఎఫ్డీవై వ్యాపారాలకు మద్దతు లభిస్తుందని తెలిపారు. ప్లాంట్ ఏకీకరణతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం సుమారు 30 శాతం పెరుగుతుందని అన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం దాదాపు రెట్టింపు కావచ్చని పేర్కొన్నారు.

## మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- రాజేంద్రనగర్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జూన్ 22 (ప్రజా జ్యోతి) :** మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట చేసిందని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ"కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ..** మహిళల ఆర్థిక, సామాజిక ఉన్నతే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మహిళల సాధికారత, వారి ఉన్నతే తెలంగాణ ప్రగతికి అసలైన నిదర్శనమని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరా మహిళా శక్తి పథకాలు ప్రతి మహిళకూ అండగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మహిళలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సదరు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి" జన్మదిన వేడుకలు....

**- ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



**కత్బుల్లాపూర్ జూన్ 22(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలోని వారి నివాసంలో ఘనంగా జరుగగా ఈ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై కొండకల్ల శ్రీనివాస్ రెడ్డితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజాసేవలో మరింత అభివృద్ధి చెందాలని శ్రీనివాస్ రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, సీనియర్ నాయకులు వారాల వినోద్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, సిద్దిక్, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2001వ రోజుకు చేరిన నార్త్ లైన్స్ క్లబ్ ఉచిత అల్పాహార సేవలు

**నిరంతర ప్రజాసేవకు సభ్యులకు అభినందనలు, లబ్ధిదారుల ఆశీర్వాదాలు.**




**కత్బుల్లాపూర్ జూన్ 15(ప్రజాజ్యోతి) :** ఈ యొక్క సభ్యుల ఆధ్వర్యంలో నిరంతరం ఉదయం 8 గంటలకు సూరారం నారాయణ మల్లారెడ్డి హాస్పిటల్ వద్ద, ఆసుపత్రికి వచ్చిన వారికి ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం ఇవ్వడం జరుగుతుంది. ఈరోజుకు 2000 రోజులు దాటి 2001వ రోజులో అడిగిడుతున్న సందర్భంగా సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియపరుస్తూ ఈ నార్త్ లైన్స్ క్లబ్ సికింద్రాబాద్ దినదినాభివృద్ధి చెందాలని ప్రజలకు సేవ చేస్తున్నటువంటి ఆ యొక్క సభ్యులకు అధ్యక్ష కార్యదర్శులకు పాల్గొంటున్నటు వంటి బీద వారందరూ కూడా ఆశీర్వదిస్తున్నారు.

# విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి,

## మండల వ్యవసాయ అధికారి, మహేష్

ఎండపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి
నేటి నుండి ఈ నెల 30 వ తేదీ వరకు మండలంలోని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి



కమల్ల మహేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను ఒకే చోట అందుబాటులో ఉంచే ఉద్దేశంతో ఈ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, ఈ విత్తన మేళాలో ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాల వరి బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048 తెలంగాణ సోన, హెచ్ఎంటీ సోన, జైశ్రీరామ్, కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715, డబ్ల్యుజీఎల్ 44 రకాల వరి విత్తనాలు, అలాగే కందులు, పెసర్లు,మినుములు, కూరగాయలు, ఇతర ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు ప్రదర్శన, విక్రయాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ ఉత్పత్తులు కూడా రైతులకు అందుబాటులో ఉంటాయని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకుని అవకాశం కల్పించబడిందన్నారు కావున మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,

# కొడిమ్యాలకు రూ.2 కోట్లు.. ఎమ్మెల్యేకు పాలాభిషేకం

కొడిమ్యాల, జూన్ 22,(ప్రజాజ్యోతి):
మండలంలోని అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్ల నిధులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగురి నాగభూషణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్,సర్పంచుల ఫోరం



జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు గుడి మల్లికార్జున్ రెడ్డి, చిలువేరి నారాయణ, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ముత్యం రెడ్డి, కంబల్ల రాజమల్లు, అజయ్ రెడ్డి, నేరెళ్ళ మహేష్, పర్లపల్లి ప్రసాద్, సింగిరెడ్డి వినోద్ రెడ్డి, గాజుల అజయ్ గౌడ్,చిర్ర చింటు,నజీర్, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ అందజేత

గొల్లపల్లి జూన్ 22 (ప్రజాజ్యోతి)
గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో సోమవారం రోజున ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థంగా ఎడమల భోజేందర్ రెడ్డి పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించి చిర్ర వైష్ణవికి 15 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన బండారు కీర్తి కి 10 వేల రూపాయలు అలాగే తృతీయ స్థానం సాధించిన రంగు రసజ్ఞ గారికి 5వేల రూపాయలు ప్రోత్సాహకంగా అందించడం జరిగింది అలాగే ఈ విద్యాసంవత్సరం కూడా స్కాలర్షిప్ ను యథావిధిగా కొనసాగిస్తాం అని భోజేందర్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ నాయకులు అవారి చందు శంకర్ రావు పెట్ ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి గోలి రమేష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి కళ్ళెం కిషోర్ కుమార్



ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు అలాగే మల్లన్నపేట్ హై స్కూల్ లో ప్రథమ స్థానం సాధించిన పడాల అక్షయ కి 10 వేల రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన మామిడిపేల్లి సాహిత్య కి ఐదు వేల రూపాయల పారితోషికం ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ఎడమల భోజేందర్ రెడ్డి మల్లన్నపేట్ గ్రామ సర్పంచ్ సిద్దెంకి లక్ష్మీ మల్లారెడ్డి శంకర్ రావు పెట్ సర్పంచ్ గోలి గంగారెడ్డి వెంగళాపూర్ సర్పంచ్ రాంరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ముస్తాబాద్, జూన్ 22 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్: రైతుల కోసం నిరంతరం పని చేస్తూ, రైతును రాజుగా నిలబెట్టే ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కేవలం రెండేళ్లలోనే రైతులకు రూ.1 లక్ష కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసి చూపించిన నాయకత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారిపై ఒత్తిళ్లు తెచ్చిన వారు నేడు రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించడంతో పాటు, లాభదాయకమైన పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సబ్సిడీలు కల్పిస్తోందని తెలిపారు.
రైతు బాంధవుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎవరైనా అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తరపున గట్టిగా ఎదుర్కొంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు, ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యుడు రంజాన్ నరేష్, గోపాలపల్లి ఉపసర్పంచ్ వేణు, సీనియర్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మిడిదొడ్డి మామిండ్ల ఆంజనేయులు, భాను, బండారి సాయి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రత్యేక అధికారి,రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్

కొడిమ్యాల, జూన్ 22,(ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం అమలును ప్రత్యేక అధికారి,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్ సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌తో కలిసి పూడూరు జెడ్పీ హైస్కూల్,కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ముందుగా పూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, బోధన తీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో సమావేశమై లక్ష్యంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, మధ్యాహ్న భోజనం, కోడిగుడ్ల సరఫరా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు, గత ఎస్ఎస్‌సీ ఫలితాలపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. డైనింగ్ హాల్, వంటశాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కిచెన్ గార్డెన్ నిర్వహణ, పరిశుభ్రత, ఎల్పీజీ గ్యాస్ వినియోగంపై ఆరా తీశారు. పాఠశాల



ఆవరణలో కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. తదనంతరం కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, ఆస్పత్రి సౌకర్యాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి మదన్ మోహన్, జిల్లా విద్యాధికారి రాము,తహసీల్దార్ నరేష్,ఎంపీడీఓ స్వరూప,మండల విద్యాధికారి శ్రీనివాస్,సర్పంచులు గడ్డం జీవన్ రెడ్డి, కదారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై దుష్ప్రచారం!

## అవినీతి పరులతో ముడిపెట్టే కుట్రలపై ఆగ్రహం

## తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు

వేములవాడ,జూన్,22:ప్రజాజ్యోతి.
ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోలేకనే తమ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ విప్,కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక మున్నూరు కాపు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు మండిపడ్డారు.
ప్రజల్లో ఆది శ్రీనివాస్ పై రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక రాజకీయ ప్రత్యర్థులు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.ఒక సామాన్య కుటుంబం నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆది శ్రీనివాస్ తన కష్టంతో,ప్రజల సమస్యలపై నిరంతర పోరాటంతో ఈ స్థాయికి ఎదిగారని పేర్కొన్నారు.ఎలాంటి రాజకీయ వారసత్వం లేకుండా,డబ్బు,అధికార అండదండలు లేకుండా ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా ఆయన మహోన్నతమైన గుర్తింపు పొందారని అన్నారు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ధాన్యం అక్రమ రవాణా కేసును అడ్డం పెట్టుకుని కొందరు కావాలనే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేరును వివాదంలోకి లాగేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ధాన్యం కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యుడు కాంగ్రెస్ నాయకుడు కావడమే తప్పు,ఆది శ్రీనివాస్‌కు ఆ వ్యవహారంతో ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేశారు.అయినప్పటికీ ఆయన ప్రతిష్టను దెబ్బతీ



యాలనే ఉద్దేశంతో కొందరు అసత్య ప్రచారానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."చట్టం ముందు అందరూ సమానమే.ఎవరైనా తప్పు చేసి ఉంటే దర్యాప్తు సంస్థలు,న్యాయవ్యవస్థ తమ పని తాము చేసుకుంటాయి.కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రజా ప్రతినిధులను కేసులతో ముడిపెట్టడం రాజకీయ నీచ సంస్కృతికి నిదర్శనం" అని మధు ధ్వజమెత్తారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై జరుగుతున్న ఈ దుష్ప్రచారం ప్రజల్లో ఏమాత్రం ప్రభావం చూపదని వారు ధీమా వ్యక్తం చేశారు.రాజకీయ ప్రత్యర్థులు అసత్యాలను ఎంతగా ప్రచారం చేసినా అవి సత్యాలుగా మారవని,చివరకు నిజమే గెలుస్తుందని స్పష్టం చేశారు.బీసీ వర్గాలకు చెందిన యువ నాయకుడిగా ఆది శ్రీనివాస్ సాధించిన రాజకీయ ప్రాధాన్యత కొందరికి అసహనంగా మారిందని,అందుకే వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని,అభివృద్ధి,ప్రజా సేవలతో ముందుకు సాగుతున్న తమ నాయకుడిపై చేస్తున్న కుట్రలను అదే స్థాయిలో తిప్పికొడతామని పేర్కొన్నారు."రాజకీయంగా ఎదుర్కోలేని వారు తప్పుడు ప్రచారాలు,వ్యక్తిగత దాడులు మానుకుని ప్రజా సమస్యలపై పోటీ పడాలనీ,ప్రజల తీర్పే అంతిమమని మధు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్యవాదులు,బీసీ సంఘాలు,కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ఖండిస్తూ మీడియా,సోషల్ మీడియా వేదికల్లో వస్తున్న నిరాధార కథనాలను ప్రజలు నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు ను విమర్శించే స్థాయి పుట్ట మధుకు లేదు

- బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కావడం ఖాయం
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం

కరీంనగర్ టౌన్ జూన్ 22 (ప్రజా జ్యోతి)
★గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పెద్ద ఎత్తున అక్రమ ఆస్తులు కూడబెట్టారని, ఆయనకు సంబంధించిన పూర్తి ఆస్తుల చిట్టా ప్రస్తుతం తమ ముందు సిద్ధంగా ఉందని గజ్జల కాంతం ఆరోపణలు చేశారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, కేటీఆర్‌లతో పాటు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై ఆరోపణలు చేశారు బీఆర్ఎస్ పార్టీ మూడు వేల కోట్లు దోచుకుంటే,పుట్ట మధుకు తొమ్మిది వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని ఆయన నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్‌లు లక్షల కోట్లు సంపాదిస్తే, గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేల కోట్లు వెనకేశారని ఆరోపించారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ కాకముందు పుట్ట మధు ఆస్తులు ఎంత, ప్రస్తుతం ఎంత అనే విషయాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పుట్ట మధు ఆస్తులపై విచారణ జరపాలన్నారు. దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాద రావు పెట్టిన రాజకీయ భిక్షతోనే పుట్ట మధు ఈ స్థాయికి వచ్చారని గజ్జల కాంతం గుర్తు చేశారు. ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇంటి గేటు వద్ద నిలబడితే, ఆయన దయతో భిక్షగా జెడ్పీటీసీగా పోటీ చేసే అవకాశం వచ్చిందని, ఆ పాత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల




శ్రీధర్‌బాబు గురించి మాట్లాడే నైతిక అర్హత పుట్ట మధుకు లేదని, పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఇసుక దందా, గంజాయి వ్యాపారం, హత్య కేసుల ఆరోపణ కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యే అయిన వ్యక్తికి వందల కోట్ల ఆస్తులు ఎలా సాధ్యమని ప్రశ్నించారు.
నియోజకవర్గంలో ఇసుక దందా, గంజాయి వ్యాపారాలు చేస్తూ అక్రమాలకు పాల్పడ్డారని, గతంలో దళిత వ్యక్తిపై దాడులు చేయించడమే కాకుండా, సంచలనం సృష్టించిన అడ్వకేట్ దంపతుల హత్య ఉదంతం వెనుక ఉన్నది నువ్వు కాదా అని పుట్ట మధును నేరుగా ప్రశ్నించారు. గతంలో మంథని మధును చంపి కాలువలో పడేసింది మీ అనుచరులేనని ఆరోపించారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం ఖాయం రాబోయే రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా బొంద పెడతారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం కాబోతుందంటూ ఆయన ఈ సందర్భంగా రాజకీయ జోస్యం చెప్పారు. పదేళ్ల పాటు దొర కుటుంబాన్ని నమ్మి మోసపోయిన ప్రజలు ఇకపై ఆ పార్టీని మరో పదేళ్లయినా నమ్మే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని, మళ్లీ ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల అజయ్, కేశవేని రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 91 లక్షల ధాన్యం స్కాం కాదు - కోట్ల రూపాయల కుంభకోణం

## టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జున్ 22 (ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరుగాలం శ్రమించి పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్లి రైతులు అమ్మిన వరి ధాన్యంలో భారీ స్కాం 5 నుండి 6 కోట్ల కుంభకోణం జరిగిందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారని, ఈ కుంభకోణంలో పెద్దపెద్ద రాజకీయ నాయకులు సంబంధిత అధికారులు ఉన్నారని వారందరిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన ( టిఆర్ఎస్) జిల్లా ఇంచార్జ్ మజీద్ ఉన్నతాధికారులను కోరారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ మాట్లాడుతూ ధాన్యం అక్రమ రవాణా చేసిన వారిని పోలీస్ శాఖ గుర్తించి 6గురిని అరెస్టు చేసి 14.16 లక్షల నగదు స్వాధీనం చేసుకుని, 46.21 లక్షలు బ్యాంకులలో ఉండగా వాటిని సీజ్ చేయడం పోలీస్ శాఖ పనితీరును అభినందించాల్సిందే అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు తీసుకెళ్లగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని తూకం వేసి రైతుల వివరాలు ధృవీకరించడం జరుగుతుందన్నారు. ట్రాక్ షీట్ జారీ చేసి ధాన్యాన్ని గోదాంలకు రవాణా చేయగా, గోదాంలో ధాన్యాన్ని దిగింపు చేసిన అనంతరం నమోదు చేయడం జరుగుతుందని అట్టి దాన్యం ఆన్లైన్ అప్డేట్ అవుతుందన్నారు. అనంతరం రైతులకు డబ్బులు బ్యాంకుల ద్వారా చెల్లింపు జరుగుతుందని, ఏ ఒక్క ప్రక్రియ కాకున్న రైతులకు చెల్లింపులు జరగవు అన్నారు. అలాంటి పకడ్బందీ ప్రక్రియ ఉండగా




ఇంత పెద్ద భార్య ధాన్యం కుంభకోణం జరగడం దారుణమని ఈ కుంభకోణంతో రైతులు నష్టపోవడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ అధినేత కవితక్క ముఖ్యమంత్రి కావడం ఖాయమని, పాంచ జన్యం పథకాలతో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి– ఉద్యోగాలు, రైతే రాజు, సామాజిక న్యాయం దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో
నడపడానికి కవితక్క కంకణం కట్టుకోవడం జరిగిందన్నారు. కవితక్క ముఖ్యమంత్రి కాగానే రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం అన్ని కార్యాలయాలలో ప్రత్యేక గది ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని నియమించి సమస్యలు వెంటనే పరిష్కరించి రైతులకు అండగా ఉంటానని కవితక్క హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, సంబంధిత అధికారులు ఇంకా చాలామంది ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందని వివిధ పత్రికలలో కూడా రావడం జరిగిందన్నారు.
కుంభకోణంలో ఎవ్వరు ఉన్న వారిని గుర్తించి ఉన్నతాధికారులు శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిఆర్ఎస్ జిల్లా ఇంచార్జ్ మజీద్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కదిరే భాస్కర్, సయ్యద్ జావిద్, ఓర్సు అశోక్, బైరి రాజేష్, సయ్యద్ మౌలా, వేములవాడ నాయకులు తోట కనకయ్య, అంతర్పుల బాబు, వీర్నపల్లి మండల నాయకులు బండి శ్రీహరి, మండేపల్లి రవి పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో విత్తన మేళా

## 23 నుంచి 30 వరకు నిర్వహణ

బుగ్గారం, జూన్ 22(ప్రజాజ్యోతి ):
రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించడం లక్ష్యంగా బుగ్గారం మండలంలోని రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు బుగ్గారం, శకళ్ళ రైతు వేదికల్లో విత్తన మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మేళాలో ప్రభుత్వం సాగుకు సూచించిన బీపీటీ–5204, ఆర్ఎన్ఆర్–15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎం–1638, కేఎన్ఎం–7715, డబ్ల్యుజీఎల్–44 తదితర వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా కందులు, పెసర్లు, మినుములు, వివిధ కూరగాయల విత్తనాలతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటల విత్తనాల ప్రదర్శన, విక్రయాలు కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# డైరీ అధ్యక్షుడిగా గుణవర్ధన్

ఇల్లంతకుంట జూన్ 22(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల ఉత్పత్తిదారుల సంఘం



ఎన్నికలు సోమవారం రోజున నిర్వహించగా అధ్యక్షుడిగా తోట గుణవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుతూ సంస్థ అభివృద్ధికీకృషి చేస్తానని పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు నా ఎన్నికకు సహకరించి న డైరెక్టర్లకు పాల ఉత్పత్తి దారుల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసూపర్వైజర్ వెంకట్ రాంరెడ్డి సతీష్ రెడ్డి వెటర్నరీ అసిస్టెంట్ ఏమ్ డి ఆరిఫ్ సంస్థ కార్యదర్శి రాంరెడ్డి పాల ఉత్పత్తి దారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత డైరీల పంపిణీ

ఇల్లంతకుంట జూన్ 22 (ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు పాఠశాలలో



చదువుతున్న 80 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రుల కోరిక మేరకు హోం వర్క్ చేయుటకు డైరీలను ఉపాధ్యాయ బృందం అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజు హోంవర్క్ ను డైరీలో నమోదు చేసుకుని ఇంటివద్ద పూర్తి చేయాలని, చక్కగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలి ఎస్ ఐ అశోక

ఇల్లంతకుంట జూన్ 22(ప్రజజ్యోతి)
విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ అన్నారు.సోమవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింఖంపేట గ్రామంలో ఆదర్శ పాఠశాలలో నా కోటింగ్ డ్రగ్స్ నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు తెలియజేశారు. ఎక్కువగా 16 సంవత్సరాలు పైబడిన





విద్యార్థులు, యువత ఈ డ్రగ్స్ బారిన పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులను డ్రగ్స్ కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా చుట్టుపక్కల డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానం వస్తే 1908కు కాల్ చేసి తెలియజేయాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు మెయిల్ ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని, అలా ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అయన తెలియజేశారు. డ్రగ్స్ నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రహీంఖాన్పేట్ గ్రామ సర్పంచ్ కముటం లావణ్య రాములు, ప్రిన్సిపల్ గంగాధర్ ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతువేదికలో విత్తన మేళ

ఇల్లంతకుంట జూన్ 22 (ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రైతుసోదరులు మంగళవారం నుండి రైతువేదికలో విత్తన మేళ నిర్వహిస్తున్నందువలన మండలంలోని ఆసక్తిగల రైతులు ఇల్లంతకుంట రైతు వేదికకి వచ్చి విత్తనాలు కొనుగోలు చేయగలరనీ వ్యవసాయాధికారి సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు అలాగే కొనుగోలు చేసిన విత్తనాల రిసిప్ట్ కూడా భద్రపరచుకోగలరనీ ఇట్టి రిసిప్టను కొనుగోలు అయ్యేవరకు భద్రపరచుకోవాలనీ గవర్నమెంట్
ప్రకటించిన ఏడు రకాల సన్న వరి విత్తనాలకి మాత్రమే బోనస్ ఇవ్వబడునని ఈ విత్తనాలతో పాటు, పత్తి, కంది కూరగాయ విత్తనాలు కూడా అందుబాటులో ఉంటాయి కావున రైతులు విత్తన మేళాను వినియెగించు కోగలరు అని తెలిపారు

## కారేపల్లిలో బంగారు ఆభరణాలు చోరీ



**కారేపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రానికి చెందిన కేతిమాల సారయ్య ఆదివారం రాత్రి ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో దుండగులు ఇంటి వెనకాల నుంచి ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు 5 తులాల బంగారాన్ని అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి ముందు కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా గుర్తుతెలియని దొంగలు ఇంటి వెనకాల నుంచి లోపలికి చొరబడ్డారు. అనంతరం ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఉదయం కుటుంబ సభ్యులు బీరువా తెరిచి ఉండటాన్ని గమనించి పరిశీలించగా బంగారం కనిపించకపోవడంతో దొంగతనం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సింగరేణి ఎంపీడీవోగా పద్మావతి



**కారేపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ప్రజా పరిషత్ అధికారిగా బానోతు పద్మావతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల ఎంపిఓ గా పనిచేస్తూ పదోన్నతపై సింగరేణి ఎంపీడీవో గా వచ్చారు. ప్రస్తుతం ఇన్చార్జి బాధ్యతలు చేపడుతున్న ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆఫీస్ సిబ్బంది ఆమెను శాలువాలతో పుష్పగుచ్చలతో సత్కరించారు.

## నీటి నిలువ లేకుండా ముందస్తు జాగ్రత్తలు

● సర్పంచ్ పూసం ఎల్లయ్య



**కారేపల్లి, జూన్ 22, ప్రజా జ్యోతి:** గ్రామంలో నీటి నిలవల్లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సర్పంచ్ పూ సం ఎల్లయ్య అన్నారు. సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలోని లింకు రోడ్ల వెంట వర్షాకాలం నీటి నిల్వలు ఉండి గ్రామస్తుల రాకపోకలకు ఇబ్బందులు జరుగుతున్నాయి. ఈ విషయం గమనించిన సర్పంచ్ ,పాలకమండలి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సోమవారం నీరు నిలవ లేకుండా సైడ్ కాలవలు తీసి అవసరం ఉన్న చోట పైపులు వేశారు. దీంతో గ్రామంలోని రోడ్ల వెంట మురుగునీరు, వర్షం నీరు నిలువ లేకుండా గ్రామం బయటికి వెళ్లే విధంగా కాలవలు తీసి మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె .అనూష, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య ,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు పొందండి



**నేలకొండపల్లి, జూన్ 22 ప్రజాజ్యోతి :** రైతులు నాణ్యమైన విత్తనాలను పొందాలని నేలకొండపల్లి వ్యవసాయాధికారి యం.రాధ సూచించారు. మండల కేంద్రంలోని తన చాంబర్లో సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...మండలం లోని రైతులకు అందుబాటులో విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు సరఫరా కు రైతు వేదికలలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. మండలం వ్యాప్తంగా నేలకొండపల్లి, ముజ్జుగూడెం, రాజేశ్వరపురం, చెరువుమాధారం, నాచేపల్లి, కొంగర, మండ్రాజుపల్లి రైతు వేదికలలో వరి - విత్తనాలు ఉంచినట్లు తెలిపారు. 23 నుంచి 30 వరకు సన్న రకం వడ్లు అందుబాటులో ఉ ఒడనున్నట్లు తెలిపారు. బీపీటీ 5204, "ఆర్ఎన్ఆర్.15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్యం 1638, "వరంగల్-44, కేఎన్యం 7715 రకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం 5640 క్వింటాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు వీటి తో పాటు ఆరు తడి పంటలకు సంబంధించిన విత్తనాలను కూడ రైతు వేదికలలో కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో తగ్గట్టుగా సాగు కు సన్నద్ధం కావాలని సూచించారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కార్మికుల సంక్షేమానికి తపించిన మేస్త్రీ వీరయ్య

● నున్న నాగేశ్వరరావు

**కారేపల్లి, జూన్ 22, ప్రజాజ్యోతి:** కేంద్ర,రాష్ట్ర పాలకులు కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. సోమవారం కారేపల్లి మండల విశ్వనాథపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయు) సింగరేణి మండల గౌరవ అధ్యక్షులు చిత్తులూరి వీరయ్య సంస్మరణ సభ శనగ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నున్నా నాగేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వద్ద పని చేసే కార్మికుల సంక్షేమానికి పరితపించే వ్యక్తి వీరయ్య మేస్త్రీ అని కొనియాడారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీను, వ్యకాస జిల్లా ఉ పాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నిత్యం 100 మందికి పని కల్పించటమే కాకుండా వారి సంక్షేమం చూచే వ్యక్తి కాబట్టే వీరయ్య మేస్త్రీ అందరి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వివాద



రహితుడైన మేస్త్రీ వీరయ్య ను రక్షించుకోవటానికి కుటుంబ సభ్యులే కాకుండా సీఐటీయు, సీపీఐ(ఎం) తరుపున ఎంతో పరితపించారని అయినా వీరయ్యను రక్షించలేకపోయామన్నారు. నిర్మాణ రంగంలో తన నైపుణ్యం, రాజీలేనితనంతో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదిగారని కొనియాడారు. కార్మికుల వేల్ఫేర్ బోర్డు ఏర్పాటు జరిగిన పోరాటాలలో వీరయ్య పాత్ర శ్లాఘనీయమన్నారు. వేల్ఫేర్ బోర్డు నుండి నిర్మాణ కార్మికులకు లబ్ధి చేకూరటానికి తపించే వారన్నారు. సభకు ముందు కారేపల్లి క్రాస్ రోడ్ లో నిర్మించిన వీరయ్య మేస్త్రీ స్తూపాన్ని భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీను అవిష్కరించగా, సీఐటీయు జెండాను మండల అధ్యక్షులు కేలోత్ రవి ఎగరవేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, హమాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ముక్కా సీతారాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె హుస్సెన్, ఉపసర్పంచ్ బొమ్మల ధనమ్మ, ఎస్ఎస్ఎస్ (బ్రిక్స్) అధినేత వీరెల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెసు నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, తిరుమలరావు, బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, బీజేపీ నాయకులు తురక నారాయణ, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేగళ్ల మంగయ్య, వల్లభినేని మురళి, వడ్డె అజయ్ బాబు, తలారి దేవప్రకాష్, కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, భాగం వెంకటప్పారావు, సీఐటీయు నాయకులు ఎస్.కే.సైదులు, అబ్దుల్ వాహేద్, మున్నా, కిరణ్. ఆదెర్ల వినయ్ కుమార్, ఆరెల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి వరుస కథనాలపై

# మౌనం వీడని అధికార యంత్రాంగం

● గిరిజనుల ఆర్థిక దోపిడీ పై ఎందుకీ నిర్లక్ష్యం..? ● స్పందిస్తే సీట్లు కదులుతాయనే భయమా..?

● మామూళ్ల మత్తు వీడలేకపోతున్నారా..?

**మణుగూరు, జూన్ 22 (ప్రజాజ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అవినీతి అక్రమాలతో ఇసుక ర్యాంపులు నడిపిస్తూ ఆదివాసీల పొట్టను కొడుతున్నారని 'ప్రజాజ్యోతి' వరుస కథనాలతో ప్రజలను చైతన్యం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నప్పటికీ ఆ కథనాలపై అధికార యంత్రాంగం ఏమాత్రం కూడా స్పందించకపోవడం దారుణమని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయవాదులు, గిరిజన ఆదివాసి సంఘాల నాయకులు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. గత కొద్ది రోజులుగా 'ప్రజాజ్యోతి' ప్రచురించిన కథనాల సారాంశం ఇదీ :

'ఇసుక ర్యాంపు బినామీలకు చట్టమే చుట్టం'గా గిరిజన సొసైటీల ముసుగులో ఆంధ్ర,



తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఇసుక ర్యాంపు ఆదివాసీల ముసుగులో బడా బినామీలు కోట్లు ఎలా దండుకుంటున్నారో వివరించింది. 'రాత్రి వేళ ప్రొక్లైన్ల ఇంద్రజాలం' ఎన్జీటీ నిబంధనలకు విరుద్ధంగా 15 అడుగుల లోతు తవ్వకాల ఫోటోలు ప్రచురించింది. స్థానిక సంబంధిత రెవెన్యూ అధికారుల లాగిన్లు బినామీల చేతిలో'ఉంచుకొని నెలకు రూ.5 లక్షల మామూళ్ల లెక్కలు, బిల్లుల గోల్‌మాల్ బయటపెట్టింది. 'ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక లేదు కానీ వెంచర్లకు మాత్రం రాత్రికి రాత్రి' తరలిపోతుందని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గిరిజనుడి కన్నీళ్లు, బినామీల దందా వివరిస్తూ ప్రజలకు కళ్ళకు కట్టినట్లుగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై వార్తలు రాస్తుంటే అవి నిజమా అబద్ధమా అనే విషయంలో అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. 'గోదారమ్మ గర్భఘోష' కోతకు గురవుతున్న లంక గ్రామాలు, బోర్లు ఎండిపోతున్న ఆదివాసీల ప్రజల గోస పాలక యంత్రాంగానికి కనిపించడం లేదంటూ మండిపడుతున్నారు. ఇన్ని ఆధారాలు, ఫోటోలు, ఉన్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు.

**మౌనం వెనుక ఉన్న అసలు కారణాలు**

అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్న కారణాలు, ప్రజలు అనుమానిస్తున్న అంశాలు మామూళ్ల మత్తు నోరు విప్పితే బండారం బయటపడుతుందనే భయమా, ప్రతి రీచ్ నుంచి మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలకు నెలకు రూ.లక్షల వరకు మామూళ్లు వెళ్తున్నాయని 'ప్రజాజ్యోతి' ఆరోపించింది. ఇప్పుడు స్పందించి తనిఖీకి వెళితే, "మరి ఇన్నాళ్లు ఎందుకు ఊరుకున్నారు? మీకు వాటా ఎంత?" అని ప్రజలు నిలదీస్తారు. ఆ భయంతోనే మౌనంగా ఉంటున్నారా, "మేము కదిలితే మా బండారం


ప్రజాజ్యోతి
ఇసుక ర్యాంపుల...
ఇంద్రజాలం


ప్రజాజ్యోతి
ఇసుకాసురుల...
కబంధ హస్తాల్లో ఏజెన్సీ..!

బయటపడుతుంది" అని ఓ స్థాయి అధికారుల నుండి మరొక్కస్థాయి అధికారి పేరు చెప్పడానికి ఇష్టపడడం లేదని చెప్పితే మా బండారం ఎక్కడ బయట పడుతుందో అనే భయంతో ఉంటున్నారని ప్రజలు ప్రశ్నించు కుంటున్నారు. రాజకీయ ఒత్తిడా లేక 'సీటు కదులుతుందనే భయమా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. "ఆ రీచ్ మా నాయకుడి బినామీది. మా జోలికి వస్తే 24 గంటల్లో ట్రాన్స్‌ఫర్" అని పై నుంచి ఫోన్లు వస్తున్నాయి. కథనాలపై స్పందించి చర్యలు తీసుకుంటే రాజకీయ నాయకుల ఆగ్రహానికి గురై సీటు కోల్పోతామనే భయం. అందుకే కలెక్టర్ స్థాయి అధికారులు కూడా "చూద్దాం... చేద్దాం..." అని కాలయాపన చేస్తున్నారా, ప్రజల కంటే సీటు ముఖ్యం అయిపోయిందా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. 2 రోజులు హడావుడి తర్వాత అందరూ మర్చిపోతారు అనే ధీమానా పేపర్‌లో రాస్తే 2 రోజులు హడావుడి ఉంటుంది. తర్వాత కొత్త వార్త వస్తుంది. అందరూ మర్చిపోతారు. "మేము ఎందుకు రిస్క్ తీసుకోవాలి?"ఇది కొంతమంది అధికారుల మైండ్‌సెట్. ప్రజా సమస్యలను 'లైట్' తీసుకునే ఈ నిర్లక్ష్య ధోరణే అక్రమార్కులకు కొమ్ముకాస్తోంది. 'మాకేం సంబంధం' అనే నిర్లిప్తత. ఇసుక మైనింగ్ డిపార్ట్‌మెంట్ చూసుకుంటుంది. మేము రెవెన్యూ వాళ్లం. మాకేం సంబంధం? అని రెవెన్యూ అధికారులు. శాంతిభద్రతలే మా పని. ఇసుక మా పరిధిలోకి రాదని పోలీసులు. ఇలా ఒకరిపై ఒకరు నెపం నెట్టుకుని, గిరిజనుల ఆర్థిక దోపిడీని చోద్యం చూస్తున్నారు.

**గిరిజనుల ఆర్థిక దోపిడీ - మౌనం వల్ల జరుగుతున్న నష్టం**

అధికారుల మౌనం వల్ల ప్రతి రోజూ జరుగుతున్న నష్టం ఒక్కో రీచ్‌లో రోజుకు రూ.10 లక్షల అక్రమ ఆదాయం. నెలకు రూ.3 కోట్లు. ఈ డబ్బు గిరిజనులకు చెందాల్సింది. కానీ బినామీల జేబుల్లోకి వెళ్తోంది. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవాలంటే ట్రాక్టర్ ఇసుకకు రూ.10 వేలు. సొంత ఊరిలో ఇసుక ఉన్నా గిరిజనుడు అప్పు చేయాల్సి వస్తోంది. 15 అడుగుల లోతు తవ్వకాలతో 400 బోర్లు ఎండి పోయాయి. 200 ఎకరాల లంక భూమి కోతకు గురైంది. ఈ నష్టం తరతరాలకు వాటిల్లుతుందని ప్రజలు పేర్కొంటున్నారు. "ప్రభుత్వం మనల్ని పట్టించుకోదు" అని గిరిజనులు ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదం. అధికారుల మౌనం అంటే బినామీల దోపిడీకి పరోక్ష అంగీకారమేనా...! ఇకనైనా మౌనం వీడండి, ప్రజల డిమాండ్ 'ప్రజాజ్యోతి' కథనాలు కేవలం అక్షరాలు కావు. అవి గిరిజనుల కన్నీళ్లు, గోదారమ్మ ఘోష, రాజ్యాంగ స్ఫూర్తి. వాటిని పట్టించుకోకపోతే ప్రజాస్వామ్యం ఖూనీ అయినట్టే. 'ప్రజాజ్యోతి' కథనాలు నిజమా? అబద్ధమా? నిజమైతే చర్యలు ఏవి? అబద్ధమైతే ఖండన ఏది? అని ప్రజలు కోరుతున్నారు. ఐటీడీఏ పీవో, మైనింగ్ ఏడీ, ఆర్డీఓ, తహశీల్దార్లు మీరు క్షేత్రస్థాయికి వెళ్లి, బినామీలను అరెస్ట్ చేసి, ప్రొక్లైన్లు సీజ్ చేసి నిరూపించుకోండి. లేకపోతే మీరు కూడా ఈ దోపిడీలో భాగస్వాములే అవుతారని ప్రజలు భావిస్తున్నారు. గిరిజనుల ఆర్థిక దోపిడీపై నిర్లక్ష్యం వహిస్తే చరిత్ర క్షమించదు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా మౌనం వీడాలి. 'ప్రజాజ్యోతి' లేవనెత్తిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాలి. ప్రతి అక్రమంపై చర్యలు తీసుకోవాలి. లేకపోతే "మామూళ్ల మత్తులో ఉన్న అధికారులు" అనే మచ్చ మీకు శాశ్వతంగా అంటుకుంటుంది. గిరిజనుల కన్నీళ్లు తుడవాలా? బినామీల కాసులు లెక్కపెట్టాలా? తేల్చుకోవాల్సింది మీరే అంటూ ప్రజలు గమనిస్తున్నారు.

"పత్రికలు ప్రజల పక్షం" అంటారు. ఆ మాటను నిజం చేస్తూ 'ప్రజాజ్యోతి' దినపత్రిక భద్రాద్రి ఏజెన్సీలో జరుగుతున్న ఇసుక మాఫియా దోపిడీపై గత వారం రోజులుగా వరుస కథనాలు ప్రచురిస్తోంది. గోదావరి గర్భాన్ని గుల్ల చేస్తున్న బినామీలు, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక దొరక్క ఏడుస్తున్న గిరిజనులు. నెలకు రూ.10 లక్షల మామూళ్లు తీసుకుంటున్న అధికారులు. అన్నీ ఆధారాలతో సహా బట్టబయలు చేసింది. కానీ ఆశ్చర్యం... జిల్లా కలెక్టర్ నుంచి స్థానిక రెవిన్యూ అధికారుల వరకు ఒక్క అధికారి నోరు విప్పలేదు. ఒక్క వివరణ ఇవ్వలేదు. ఒక్క చర్య తీసుకోలేదు. పేపర్‌లో 'అక్రమాలు' అని అచ్చేసినా 'దోపిడీ' అని చెప్పినా అధికార యంత్రాంగం మాత్రం మౌనముద్రలోనే ఉంది. గిరిజనుల ఆర్థిక దోపిడీపై ఈ నిర్లక్ష్యం ఎందుకు? స్పందిస్తే తమ సీట్లు కదులుతాయనే భయమా? లేక బినామీలు ఇచ్చే మామూళ్ల మత్తు వీడలేకపోతున్నారా? అనే అంశంపై ప్రజలకు అర్థమయ్యేలా స్పష్టమైన విశ్లేషణలు ప్రజాజ్యోతి వరుస కథనాలలో వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం వెనుక కారణాలు ఏమిటోనని ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు.

## విద్యార్థుల ఎన్రోల్మెంట్ టార్గెట్ చేరుకోవాలి




**నేలకొండపల్లి, జూన్ 22 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య లక్ష్యం చేరుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం ను నిర్వహించారు. పాఠశాల లగీ వారీగా సమీక్ష చేపట్టారు. 15 కంటే తక్కువగా ఉన్న పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం పాఠశాలల వారీగా ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాల్సిందేనన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థ, యువత ను సమన్వయం చేసుకుని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల నమోదు సంఖ్య ను ఎట్టి పరిస్థితులలో పెంచాల్సిందేనన్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా నోట్ పుస్తకాలను అందించారు. ఈ సమావేశంలో యంపీడీవో యం.యర్రయ్య, ప్రాధమిక, ప్రాధమికొన్నత పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## విత్తన మేళాను సద్వినియోగం చేసుకోవాలి

● మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు

**ములకలపల్లి, జూన్ 22(ప్రజాజ్యోతి):** మండలంలోని నాలుగు రైతు వేదికల్లో ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు వ్యవసాయ



శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్‌బాబు తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. విత్తన మేళాలో వివిధ రకాల నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉ ంటాయని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం సూచించిన వరి సన్న రకాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-1638, జేజీఎల్-7715, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, పప్పు దినుసులు, నూనెగింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు తమ సమీప రైతు వేదికలను సందర్శించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తాటి





**ములకలపల్లి, జనవరి 22, (ప్రజాజ్యోతి):** మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన వెదుళ్లపల్లి నాగబాబు గారి అల్లుడు చరుగొర్ల ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ తొలి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి ప్రసాద్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగంటి రాము, కృష్ణ, వినోద్, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, నాగు, దేవినాథ్, చెన్నారావు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఓసీపీలో సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) తిరుమలరావు పర్యటన

**టేకులపల్లి,జూన్ 22,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా టేకులపల్లి మండల కోయగూడెం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టును సోమవారం సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) యం. తిరుమలరావు సందర్శించి గని కార్యకలాపాలను పరిశీలించారు. కేఓసీ వ్యూ పాయింట్ నుంచి గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపు, బ్లాస్టింగ్, లోడింగ్, రవాణా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోజువారీ బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలు, ప్రస్తుత ప్రగతి, యంత్రాల పనితీరు తదితర అంశాలపై ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్యతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి, రవాణా కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఉద్యోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని రక్షణ ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తి కొనసాగించాలని ఆదేశించారు. సంస్థ నిర్దేశించిన రోజువారీ, నెలవారీ, వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేలా సమష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం బొగ్గు రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన డైరెక్టర్ యం. తిరుమలరావు గనికి సంబంధించిన టీసీ పాయింట్లు, వేబ్రిడ్జి,చెక్‌పోస్టులు, బొగ్గు నిల్వ కేంద్రాలు, రవాణా మార్గాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. బొగ్గు రవాణా ప్రక్రియ పారదర్శకంగా



జరుగుతోందా, ఎక్కడైనా అక్రమ రవాణా లేదా నష్టానికి అవకాశం ఉందా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల వెలువడిన వార్తల నేపథ్యంలో ప్రతి దశను సమగ్రంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు అన్ని దశల్లో పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి సంస్థ ఆస్తులను పరిరక్షించడంతో పాటు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేఓసీ మేనేజర్ శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీర్ ఎం. చిన్నయ్య, ఐటీ మేనేజర్ చైతన్య, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజేష్‌తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో చైతన్యం కోసమే గో టూ విలేజ్

### కొమ్ము రాజశేఖర్ మాదిగ

రంగారెడ్డి జూన్ 22 (ప్రజా జ్యోతి): మాదిగ జాతి విద్యార్థులలో అక్షరాస్యతను పెంపొందించి, వర్గీకరణ ఫలాలను అందరికీ అందేలా చేయడమే గో టు విలేజ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము



రాజశేఖర్ మాదిగ పేర్కొన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం లో కొత్తపేట లో విద్యార్థులతో గోయింగ్ టు విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొమ్ము రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాల ఫలితంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ గ్రామాల్లోని విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉన్నంత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరిని చైతన్య పరచడమే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు జీ నవీన్ కుమార్, కార్తికేయ, రఘు, సాయి తేజ్, అరుణ్ , విష్ణు వర్ధన్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా నల్ల కాశయ్య మాదిగ

రంగారెడ్డి జూన్ 22 (ప్రజా జ్యోతి): ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ డబల్ బెడ్ రూమ్ ల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నీ ఎల్బీనగర్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బత్తిన సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.అధ్య



క్షులుగా నల్ల కాశయ్య మాదిగ, ఉపాధ్యక్షుడు నగరికంటి ఏసు మాదిగ ,ప్రధాన కార్యదర్శి ఇరుగు ఎల్లయ్య,కార్యదర్శి ఆకారపు లింగయ్య,కమిటీ మెంబర్ లుగా భీమనపల్లి సిద్ధు, గ్యార యాదయ్య , ప్రశాంత్, నర్రా శ్రీనివాస్, ఇరుగు వీరన్న , శ్రీరాములు, శివ,సురేష్,నగరికంటి ఉపేంద్ర, మహిళా నాయకులు,సీనియర్ నాయకులు దేరంగుల క్రాంతి కుమార్, బీసీ నాయకులు గోపు శివ తదితరులు పాల్గొన్నారు.

## రాయికోడ్,హుల్గేరా రైతు వేదికల్లో కిసాన్ సీడ్ మేళా నిర్వహణ

రాయికోడ్ జూన్ 22 (ప్రజా జ్యోతి) మండలంలోని హుల్గేరా మరియు రాయికోడ్ రైతు వేదికలలో నేడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "కిసాన్ సీడ్ మేళా" కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సారిక తెలిపారు. అదేవిధంగా ఈనెల 30 వరకు మండలంలో కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని రైతులకు నాణ్యమైన విత్తనాలు,పంటల సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు,వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించనున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతులకు ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించడం,అధిక దిగుబడులు ఇచ్చే మెరుగైన వంగడాలను పరిచయం చేయడం,ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం లక్ష్యంగా ఈ కిసాన్ సీడ్ మేళాను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా రైతులకు వివిధ పంటల ధృవీకరించబడిన విత్తనాలు, కొత్త రకాల వంగడాలు, విత్తనోత్పత్తి సాంకేతికతలు, పంటల నిర్వహణ పద్ధతులు మరియు ఆధునిక వ్యవసాయ విధానాలపై నిపుణుల ద్వారా సూచనలు అందించబడతాయి.అలాగే రైతులు కందులు, పెసర్లు, మినుములు, సోయాబీన్ విత్తనాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది.అందువల్ల మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## లక్నోలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

దీంతో లోపల ఉన్న విద్యార్థులు ఊపిరాడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో దాదాపు 14 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ భవనంలో కోచింగ్ సెంటర్‌తో పాటు పలు దుకాణాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఐదుగురు నుంచి ఏడుగురు విద్యార్థులు భవనం నుంచి దూకినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఎనిమిది ÷రిరజన్లతో ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పలువురు విద్యార్థులు భవనంలో చిక్కుకుపోయి ఉ ండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యలను వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఘోర అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నిబంధనలకు పాతర

## టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

- రోడ్ల పైనే వ్యాపారానికి సంబంధించిన సామాగ్రి ఏర్పాటు.
- ప్రాణ నష్టం జరిగితే గాని అధికారులు నిద్రమత్తు వీడరా?.
- కుంట్లూరు రోడ్డులో ఇరువైపులా యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.
- నాగోల్ సర్కిల్ 11లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పనిచేస్తుందా?
- డౌన్ అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రతిష్ట

అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 22 (ప్రజాజ్యోతి): చీకటి పడిందంటే ఎల్ఈడి లైట్ల వెలుతురులో అక్రమ నిర్మాణాలు జిగేల్ మంటూ దర్శనమిస్తాయి.ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలంటూ వారికి ఫిర్యాదులు అందుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ తమకేం పట్టదన్నట్లు నిద్రమత్తులో తూలుతున్నారు .హయత్ నగర్ సులబ్ కాంప్లెక్స్ నుండి మొదలుకొని రోడ్డుకు ఇరువైపులా డబ్బాలు ఏర్పాటు చేసుకుని ఆ డబ్బాల ముందు తమ వ్యాపారానికి సంబంధించిన వ్యాపార సామాగ్రిని, సూచిక బోర్డులను రోడ్డుపైన పెడుతున్నారు. ఇక తోపుడు బండ్ల పై వ్యాపారాలు కొనసాగిస్తున్న వారు కూరగాయల వ్యర్థాలను పనికిరాని సంచులను ప్రక్కనే కుప్పలుగా పడేస్తున్నారు.దీంతో రోడ్డు ఇరుకుగా మారడంతో బాటసారులు రోడ్డుపైనే నడవాల్సి రావడంతో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి.డబ్బాలు తోపుడు బండ్ల వద్ద కొనుగోలుకు వచ్చే వాహనదారులు తమ కార్లను, ఆటోలను,బైక్ లను రోడ్డుపైనే నిలిపి కొనుగోలు చేస్తుండడంతో అసలే ఇరుకైన చిన్న రోడ్డులో ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అసలే ఇరుకైన రోడ్డులో అక్రమ వ్యాపారాలతో ఉదయం వేళల్లో స్కూళ్లకు కాలేజీలకు ఉద్యోగాల నిమిత్తం ఆఫీసులకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు ఈ మార్గంలో తొందరగా వెళ్లే పరిస్థితులు కనుచూపు మేరలో కనిపించడం లేదు


**మల్కాజ్ గిరి మున్సిపాలిటీ ఎల్బీనగర్ జోన్ నాగోల్ సర్కిల్ 11 లో అక్రమ నిర్మాణాలను కట్టడి చేసే టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పని చేస్తుందా? అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.నాగోల్ సర్కిల్ 11 పరిధిలోని హయత్ నగర్ నుండి కుంట్లూరు రోడ్డు మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా పుట్టగొడుగుల్లా ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా డబ్బాలు తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి.**

అక్రమ నిర్మాణాలతో తరచుగా రోడ్డు ప్రమాదాలు హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే దారిలో నిర్మాణంలో ఉన్న శ్రీకృష్ణుడి టెంపుల్ వై జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మదర్ డైరీ నుండి వై జంక్షన్ మీదుగా ప్రియదర్శిని కాలనీకి వెళ్లే మార్గంలో మూల మీద యదేచ్ఛగా అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేయడం,తమ వ్యాపారాల కోసం పరదాలు ఏర్పాటు చేసుకోవడంతో అటువైపు వెళ్లే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రాణ నష్టం జరిగితే కానీ చర్యలు తీసుకోరా అనే ఆరోపణలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి.

డౌన్ అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రతిష్ట ఇటీవల ప్రియదర్శిని కాలనీ వై జంక్షన్ సమీపంలో ఓ వ్యక్తి టీ కొట్టు ఏర్పాటు చేసుకున్నాడు, మరో రెండు రోజుల తరువాత పాన్ షాప్ డబ్బా ప్రత్యక్షమైంది.అది కూడా చాలదన్నట్లుగా ప్రక్కనే మరికొంత స్థలాన్ని ఆక్రమించుకొని పరదాలు ఏర్పాటు చేసి వచ్చే కస్టమర్లు కూర్చొని సిగరెట్లు టీ తాగేందుకు సిట్టింగ్ సైతం ఏర్పాటు చేశాడు,తన అక్రమ నిర్మాణానికి కస్టమర్లను ఆకర్షించేందుకు రంగురంగుల విద్యుత్ దీపాలతో లోపల బయట అలంకరించాడు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తమ అక్రమ వ్యాపారాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగేందుకు తమ డబ్బాల ముందు కొందరు తడకలతో రక్షణ కవచాలు ఏర్పరచుకున్నారు.ఇంత జరుగుతున్న నాగోల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

అక్రమ నిర్మాణాలకు శాశ్వతంగా అడ్డుకట్ట వేయడంలో మున్సిపల్ అధికారులు విఫలం హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు నుండి మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న డబ్బాలు తోపుడు బండ్లను ఒక్కసారి పరిశీలిస్తే నాగోల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరు ఎలా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది.గత సంవత్సరం రోడ్డుపై ఏర్పాటు చేసుకున్న డబ్బాలను తోపుడుబండ్లను టౌన్ ప్లాన్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కూల్చివేయడం జరిగింది. ఇది జరిగిన రెండు రోజులకే తిరిగి వారు యధా స్థానంలో డబ్బాలను ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులు సంవత్సరానికి ఒకసారి చుట్టపు చూపుగా వచ్చి తూతూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టి వెళతారని,తరువాత తాము వ్యాపారాలను యదేచ్ఛగా కొనసాగిస్తామనే ధీమా అక్రమ నిర్మాణ దారుల్లో స్పష్టంగా కనిపిస్తోంది.డబ్బాలను తొలగించిన తిరిగి యధా స్థానంలో ఏర్పాటు చేసుకుంటుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మీనా వేషాలు లెక్కిస్తున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్న, స్పెషల్ డ్రైవ్ లో డబ్బాలను తొలగించిన తరువాత ఆ డబ్బాలు తిరిగి రెట్టింపు కావడం ఇక్కడ కొసమెరుపు.





మంగళవారం సంత రోజు చింత ప్రతి మంగళవారం వై జంక్షన్ నుండి ప్రియదర్శిని కాలనీ వెళ్లే రోడ్డులో సాయంత్రం వేళ కూరగాయల సంత జరుగుతుంది. పరిసర ప్రాంతాల మహిళలు ఇక్కడకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేస్తారు,రోడ్డు ప్రక్కన అక్రమంగా ఏర్పాటు చేసుకున్న డబ్బాలు ఒకవైపు,వాటి ముందే కూరగాయల వ్యాపారులు కూరగాయల విక్రయాలను నిర్వహిస్తుండడంతో రోడ్డు మొత్తం ఇరుకుగా మారి కూరగాయల కొనుగోళ్లకు వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అధికారులు క్షేత్రస్థాయిలోకి వచ్చి పరిశీలిస్తే తమ బాధలు అర్థమవుతాయని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### త్వరలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం:

నూతనంగా బాధ్యతలు స్వీకరించాను, అందువలన అక్రమ నిర్మాణాలపై అవగాహన లేదు, అక్రమ నిర్మాణాలపై పరిశీలన చేసి త్వరలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాము.

**ప్రతాప్ ,**
**టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగోల్ సర్కిల్ 11**

## ఫిలిప్పీన్స్‌లో కాల్పుల కలకలం

మొదటిపేజీ తరువాయి..

తెగబడటం చాలా అరుదైన ఘటనని స్థానిక మీడియా, అధికారులు చెబుతున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 1,500మంది విద్యార్థులు ఉండగా.. కాల్పుల ఘటనతో పాఠశాల సిబ్బంది సహా వారంతా బయటకు పరుగులు తీశారు. పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సమాచారంతో పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి దాడికి ఉపయోగించిన తుపాకులను స్వాధీనం



చేసుకున్నారు. అయితే, నిందితుల్లో ఒకరిని అదే పాఠశాలకు చెందిన విద్యార్థిగా పోలీసులు గుర్తించారు. మరోవైపు దాడిలో గాయపడిన ఐదుగురిని సమీప ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనతో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ మేరకు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతమంతా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాల్పులకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## ఒకే ఇంట్లో నలుగురు అనుమానాస్పద మృతి

మొదటిపేజీ తరువాయి..

మరో ఇద్దరి వివరాలు ఇంకా తెలియరాలేదు. నల్లగొండ ప్రకాశం బజార్‌లో సుల్తాన్ బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా, హసీనా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటన ఆత్మహత్యా? లేక హత్యా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో నలుగురు మృతిచెందడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంఘటనా స్థలం నుంచి ఆధారాలను సేకరిస్తున్న పోలీసులు, మృతుల బంధువులు, స్థానికులను విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## జోగిపేట టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షునిగా ఉలువల మల్లేష్

అందోలు, జూన్ 22, (ప్రజాజ్యోతి):





జోగిపేట టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ఉలువల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జోగిపేటలో నిర్వహించిన టూ వీలర్ మెకానిక్‌ల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు ఉలువల మల్లేష్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోగా, గోపాల్‌ను కార్యదర్శిగా, సత్యంను ఉపాధ్యక్షుడిగా, నవీన్‌ను క్యాషియర్‌గా ఎంపిక చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు యూనియన్ అభివృద్ధి, మెకానిక్‌ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. వృత్తి పరమైన నైపుణ్యాల పెంపు, సభ్యుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధులు జోగిపేట నూతన ఎస్సై శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మున్సిపల్ చైర్మన్ ఎస్. కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబులను కూడా వేర్వేరుగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మెకానిక్ యూనియన్ సభ్యులు, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967